1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

మంగళవారం | డిసెంబర్ 10, 2024 | www.navatelangana.com

విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీయాలి

నవ తెలంగాణ- నకిరేకల్

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. సోమవారం మండలంలోని తాటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన చీమ ఉడత కథలు పుస్తక ఆవిష్కరణ సభలో ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ ఆరవ తరగతి స్థాయి విద్యార్థులు చీమ ఉడత అనే రెండు పాత్రలతో విభిన్న కోణాలలో ఇరవై కథలను రాయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా కథలు రాసిన ఆరవ తరగతి పిల్లలను పుస్తక సంపాదకుడు సాగర్ల సత్తయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య, పద్మ పాల్గొన్నారు.

రాచమల్ల వెంకట నారాయణ మృతి బాధాకరం

నవతెలంగాణ- చింతపల్లి



మండలంలోని గొడుకొండ్లకు చెందిన రచమల్ల వెంకట నారాయణ మృతి చాలా బాధాకరమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం రచమల్ల వెంకట నారాయణ మృతి దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం రచమల్ల వెంకట నారాయణ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... వెంకట నారాయణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకట నారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ శ్రీదేవిశ్రీనివాస్,పోచయ్య,జగన్, తదితరులు ఉన్నారు.

భోజనం నాణ్యత లేకుంటే చర్యలు

- కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో కలెక్టర్ తనిఖీ
- ప్రిన్సిపాల్ పై కలెక్టర్ ఆగ్రహం
- జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి స్థల పరిశీలన

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లు, ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య లోపం, మధ్యాహ్న భోజనంలో పరిశుభ్రత ,నాణ్యత లేకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.సోమవారం కనగల్ మండల కేంద్రంలో. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలన్ని కలెక్టర్ తనికీ చేశారు. వంటగదిని,పాఠశాల పరిసరాలను, పాత్రలు శుభ్రం చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. కిచెన్,పాఠశాల ఆవరణలో పరిశుభ్రత లోపించడంపై ప్రిన్సిపాల్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కనగల్ మండలానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జూనియర్ కళాశాలను మంజూరు చేయగా ,కళాశాల భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు.ఆ తర్వాత సర్వేనెంబర్ 591లో కేజీబీవీ పక్కన స్థలాన్ని చూశారు. 339 సర్వే నెంబర్లో పల్లె ప్రకృతి వనం వద్ద కలెక్టర్ స్థలాన్ని పరిశీలించారు. కనగల్ మండలంలో జూనియర్ కళాశాల తో పాటు, ప్రతిక్ ఫౌండేషన్ సహకారంతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి స్థలాన్ని చూడాలన్న రాష్ట్ర రోడ్లు,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ స్థల పరిశీలన చేశారు.అంతకుముందు ఎస్ఎల్బీసీ ఆవరణలో ఉన్న తహసీల్దార్ కార్యాలయ చుట్టుపక్కల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు.

బెంచీల ఏర్పాటు కై బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కు లేఖ రాయండి

కనగల్ కేజీబీవీలో మొత్తం 230 మంది విద్యార్థులు ఉండగా, 3 తరగతి గదులలో బెంచీలు లేక విద్యార్థులు కింద కూర్చోవడం గమనించినకలెక్టర్ తక్షణమే బెంచీల ఏర్పాటు కై బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కు లేఖ రాయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు.ఆమె వెంట నల్గొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి ,తహసీల్దార్ పద్మ ఉన్నారు.

పనుల పూర్తి పై జిల్లా అధికారులు దృష్టి సారించాలి

మంజూరై పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల పూర్తి పై జిల్లా అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఆమె వివిధ అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించినప్పుడు ఆయా పాఠశాలలు, హాస్పిటళ్లు, ఇతర ప్రభుత్వ సంస్థలలో ఏర్పాటు చేయాల్సిన మౌలిక వసతులు, తీసుకోవాల్సిన చర్యలు ఏమైనా గుర్తించినట్లయితే అన్నింటిని క్రోడీకరించి నివేదిక సమర్పించాలని చెప్పారు. సీఎం కప్ పోటీలను గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ లో ఎక్కడైనా తప్పులు గుర్తించినట్లైతే వెంటనే సవరించాలని అన్నారు. స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరేందర్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

పత్తి కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలను అరికట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



పత్తి సీసీఐ కొనుగోలు కేంద్రాలలో జరిగే అవకతవకలను అరికట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మునుగోడు నియోజకవర్గం లోని వివిధ పత్తి సీసీఐ కొనుగోలు కేంద్రాలలో దళారులకుస్థానం కల్పిస్తూ,నిజమైన రైతులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల యజమాన్యాలు దళారులతో కుమ్మక్కై, రైతులను మోసం చేస్తున్నారని రైతులు పండించిన పత్తి పంటను ముందుగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ ఉండాలని, అధికారుల పర్యవేక్షణ ఆధారంగా పత్తిని కొనుగోలు చేయాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులు తెచ్చిన పత్తిని తేమ పేరుతో కొనుగోలు చేయటం లేదని, దళారులు తెచ్చిన పత్తిని నేరుగా అధికారుల అండదండలతో కొనుగోలు చేస్తున్నారని అన్నారు.పత్తి సాగుకు పెరిగిన ఖర్చులకు అనుగుణంగా మద్దతు ధర క్వింటాల్‌కు 12,500 రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం,ఎండి ఆసిస్,మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,పుచ్చకాయల నర్సిరెడ్డి, నల్పరాజు సైదులు,నీలకంఠం రాములు, మాడుగుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుంతతవ్వారు...మ్యాన్ హోల్ నిర్మించడం మార్చారు

- రెండు నెలలు అవుతున్నా పట్టించుకోని మున్సిపల్ శాఖ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ ఎస్పీ ఫంక్షన్ హాల్-మస్జిద్ సమీపంలో రోడ్డుపై మ్యాన్ హోల్ నిర్మించేందుకుగాను రెండు నెలల క్రితం పెద్ద గుంతను తవ్వారు.. పెద్ద పైపులను ఏర్పాటు చేశారు. కానీ మ్యాన్ హెూల్ నిర్మించే విషయం మరిచారు..దీంతో ఆ రోడ్డుపై నుంచి వెళ్లే ద్విచక్ర వాహన దారులు పాదాచారులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు.. భారీ గుంత అతి సమీపంలోనే ఎస్పీ ఫంక్షన్ హాల్ ఉండడంతో శుభకార్యాలకు కారు తదితర వాహనాలపై వచ్చే ప్రజలకు రోడ్డు గుంత వల్ల ప్రయాణ రాకపోకలు కొనసాగించలేక పలు అవస్థలు గురవుతున్నారు. నిత్యం ఈ రోడ్డు నుంచి నడిచే పాదచారులు వాహనదారులు కాలనీవాసులు పలుసార్లు మ్యాన్ హోల్ నిర్మించాలని మున్సిపల్ శాఖ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు సైతం ఆడుకుంటూ ఆ గుంతలో పడి ప్రమాదాలు జరగవచ్చని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు మ్యాన్ హోల్ కోసం భారీ గుంత తవ్వి నిర్మించే విషయం గుర్తుందా.. లేదా అనే ప్రశ్న ఉత్పన్నమవు తుందని కాలనీవాసులు ప్రశ్నించు కుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి త్వరితగతిన మ్యాన్ హోల్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ రోడ్డుపై రాకపోకలు, ప్రజలు నడిచి వెళ్లే విధంగా చూడాలని కోరుతున్నారు.

స్పందించని మున్సిపల్ కమిషనర్ : భారీ గుంత తవ్వి మ్యాన్ హోల్ నిర్మించే విషయంపై మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్ కు రెండుసార్లు సెల్ ఫోన్ లో వివరణ కోసం సంప్రదించగా ఆయన స్పందించలేదు.



మధు కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ- మునుగోడు

మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన కమల్ల మధు బైక్ మెకానిక్ గా విధులు నిర్వహించుకొని ఇంటికి వెళ్తుండగా బైక్ ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు సోమవారం మునుగోడు బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 41 వేల ఆర్థిక సహాయం మధు కుటుంబ సభ్యులకు అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించే మధు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు . ఆ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు . ఈ కార్యక్రమంలో మెకానిక్ యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

హింసకు మద్యం, మాదక ద్రవ్యాలే కారణం

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నకిరేకల్



హింసకు ప్రధాన కారణం మద్యం, మాదక ద్రవ్యాలేనని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో నకిరేకల్ గురుకుల పాఠశాల లో హింస పై సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న హింసలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న సంఘటనలు, సామూహిక లైంగికదాడి చేసిన ఘటనలు చూస్తుంటే ఈ దేశంలో మహిళలకు ఇస్తున్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలే లేకుంటే దేశ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల మహిళల నిష్పత్తి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను రెండవ పౌరురాలుగా చూస్తున్నారని అన్నారు. మహిళలు సగౌరవంగా తలెత్తుకున్న రోజే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లవుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. ఆరు గ్యారెంటీలలో బస్సు గ్యారంటీ తప్ప మిగిలినవి అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుంటే మహిళలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ, సహాయ కార్యదర్శి చెన్న బోయిన నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు బౌరోజు ఇందిరా, పన్నాల శశికళ, పద్మ పాల్గొన్నారు.

శంభులింగం మృతికి నివాళి

నవ తెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో మార్కెట్ రోడ్ 1వ వార్డుకు చెందిన చిట్టిపోలు శంభు లింగం అనారోగ్యంతో మరణించగా ఆయన మృతదేహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కందాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, చిట్టిపోలు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మూలనపడ్డ పౌర సేవల బోర్డులు

- సమాచారం కోసం ప్రజలు ఇబ్బందులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పౌర సేవల్లో పారదర్శకత కోసం రూపొందిన పౌర సేవలు, సమాచారహక్కు చట్టం మిర్యాలగూడలో అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో పౌరసేవలతో పాటు సమాచార కార్యదర్శి పేరు సెల్ నెంబర్లు కచ్చితంగా ప్రదర్శించాల్సి ఉన్నప్పటికీ పలు ప్రభుత్వ శాఖల్లో అమలు కావడం లేదు. ఏకంగా మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో కావలసిన సర్టిఫికెట్లు ఏయేసర్టిఫికెట్ ఎన్ని రోజుల్లో ఇస్తారు ఉండే పౌర సేవల చార్ట్ తో పాటు సమాచార హక్కు చట్టం బోర్డు ఓ మూలన పడి ఉండటమే ఇందుకు నిదర్శనం. ఒక్క మున్సిపల్ కార్యాలయంలోనే కాదు ఆర్ అండ్ బీ శాఖ, తహసీల్దార్, ఎంపిడివో, ఉపాధిహామీ, కార్మికశాఖ కార్యాలయాల్లో మచ్చుకు కూడా సమాచారహక్కు చట్టం 2005 బోర్డులు ప్రజలకు కనపడటం లేదు. దీంతో సమాచారం కోసం వచ్చే ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమాచార హక్కు పౌర సేవల బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పట్ల సమాచారహక్కు వికాస సమితి మండలఅధ్యక్షులు ఎం ఏ కలీమ్, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు షేక్ సల్మాన్ లు అభ్యంతరం వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు బోర్డు లు ప్రదర్శించడంతో పాటు సంబంధిత అధికారి పేరు సెల్ నెంబర్లు కచ్చితంగా ప్రదర్శించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ తల్లి కాదు.. కాంగ్రెస్ తల్లి

- మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -క్లాక్‌టవర్



తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించడం లేదని, తెలంగాణ తల్లిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ తల్లి గా రూపుదిద్దుకుందని ఇది పోరాడి తెచ్చుకున్న యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను కించపరచడమే నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. మార్పు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు నిరసనగా సోమవారం ఎన్‌జీ కాలేజీ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని ప్రగల్భాలాలు పలికిన ముఖ్యమంత్రి విగ్రహాలరూపును మార్చినా కేసీఆర్ నుండి తెలంగాణను వేరు చేయలేరని అన్నారు. కేసీఆర్ ప్రాణాలు ప్రణంగా పెట్టి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అన్ని రకాలుగా అభివృద్ధి చేశారన్నారు. అభివృద్ధి ఫలా లు ప్రజలు సంతోషంగా అనుభవిస్తున్న తరుణంలో ప్రజలకు ఆరు గ్యారెంటీలని మాయ మాటలు చెప్పి ప్రజలను వంచించారన్నారు. కేసీఆర్ మంజూరు చేసిన మెడికల్ కళాశాలను తాను దగ్గర ఉండి అనుక్షణం పర్యవేక్షించి 110 కోట్లతో అద్భుతంగా నిర్మిస్తే ఈరోజు వచ్చి. కళాశాల ను ప్రారంభించి తమ గొప్ప అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రితో నల్లగొండ అభివృద్ధికి ప్యాకేజీ ప్రకటింప జేయలేకపోయారని ఇది వారి అసమర్థత కు నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి,కల్లుగీత రాష్ట్ర కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు కటికం సత్తయ్య గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున్ రెడ్డి, మాలే శరణ్య రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్ మారగొని గణేష్, కో ఆప్షన్స్ సభ్యులు, కొండూరు సత్యానారాయణ, జమాల్ ఖాద్రి..సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్ నారబోయిన బిక్షం,పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,మండల పార్టీ అధ్యక్షులు,దేప వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఆశాలకు రూ.18వేల వేతనం నిర్ణయించాలి

నవతెలంగాణ -క్లాక్‌టవర్



కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. సోమవారం నల్గొండ పట్టణంలోని పానగల్లు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌కు తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు ఈనెల 2 వ తేదీ నుండి లెప్రసి, పల్స్ పోలియో, టిబి బకాయి పారితోషికాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సర్వేల బకాయిలు చెల్లించేవరకు కొత్త సర్వేలూ చేసేదిలేదని వారి ఇతర రొటీన్ పనులు మాత్రం క్రమం తప్పకుండా చేస్తూ పోరాడుతున్నారని అన్నారు. ఆశాలకు ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న జరిగే చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర ఆ తర్వాత నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పానగల్లు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్లు అనురాధ, మాధవి, శైలజ, పద్మావతి ,సుధారాణి, ధనలక్ష్మి విమల జ్యోతి చంద్రకళ కల్పన నాగమణి మమత రాణిపాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

నవతెలంగాణ -మునుగోడు



అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను వర్తింప చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి,సీఐటీయూమండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు కోరారు. సోమవారంమండల పరిషత్ కార్యాలయంలో వినతి పత్రాన్ని ఎంపీడీవో విజయ్ భాస్కర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం పేరుకుపోయిందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మునుగోడు నుండి చౌటుప్పల్ రహదారి వెంబడి చల్మెడ సరిహద్దు నుంచి మునుగోడు మండల కేంద్రం వరకు రోడ్డు ఇరువైపులా చెట్లు పెరిగి ఉన్నాయని తక్షణమే వాటిని తొలగించి రాకపోకలకు అంతరాయం జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, శివ, యాదయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భగ్గుమన్న విబేధాలు

- పోటా పోటీగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పై ఏ ప్రభావం పడుతుందో అని అయోమయంలో కాంగ్రెస్ క్యాడర్

నవతెలంగాణ-శాలిగౌరారం



మండలంలో కాంగ్రెస్‌లో మరొక సారి గ్రూపు విబేధాలు భగ్గుమన్నాయి. మండలం లో కాంగ్రెస్ నాయకులు గత కొంత కాలంగా పోటా పోటీగా రెండు వర్గాలుగా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు గా వ్యవహరిస్తున్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి ఆధ్వర్యంలో ఒక గ్రూపు ,డీసీసీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో మరొక గ్రూపు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ పరిపాలనలో ఎన్నో కష్టాల కోర్చి సమన్వయంతో పార్టీ కార్యకర్తలందరూ కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడి,మంచి మెజారిటీ తో తుంగతుర్తి ఎమ్మెల్యే గా మందుల సామేల్‌ను, భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకుంటే నేడు వర్గ పోరుతో సతమతమవుతున్నామని కాంగ్రెస్ కార్యకర్తలు వాపోతున్నారు. కాంగ్రెస్‌లో ఇలాంటి గ్రూపు పోరుతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ప్రభావం పడనుందో అనికార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే సామేల్,ఎంపీ చామల, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాంటి కాంగ్రెస్ పెద్దలు చొరవ తీసుకొని మండలంలో నాయకుల మధ్యన సమన్వయం చేయాలని కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | డిసెంబర్ 10, 2024 | www.navatelangana.com

ఒలంపియాడ్‌లో జయ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-కోదాడరూరల్



రామానుజన్ గణిత ఒలంపియాడ్ ఫైనల్ లెవెల్‌లో జిల్లాస్థాయిలో జయ పాఠశాల విద్యార్థి సత్తా చాటాడు. పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ ర్యాంకర్‌ను అభినందించి మాట్లాడారు. రామానుజన్ గణిత అకాడమి రామచంద్రాపురం వారు నిర్వహించిన గణిత ఒలంపియాడ్ ఫైనల్ లెవల్లో 5వ తరగతి విద్యార్థి కె జయమన్విత్ జిల్లా 2వ ర్యాంకు సాధించాడు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని, తోడ్పడిన తమ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అలాగే డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉత్తమ ఏపీఓగా ఇరుగు నాగయ్య

నవతెలంగాణ-చివ్వెంల



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అత్యధిక పని దినాలు కల్పించినందుకు గాను చివ్వెంల మండల ఏపీఓ ఇరుగు నాగయ్య ఉత్తమ ఏపీఓ అవార్డు అందుకున్నారు. సూర్యాపేట జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో సోమవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు నాగయ్యకు అవార్డు అందజేశారు. జిల్లాలోని అన్ని మండలాల కంటే ఎక్కువగా ఉపాధిహామీ పనిలో అత్యధిక పనిదినాలు కల్పించినందుకు గాను అవార్డ్ ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పీడీ అప్పారావు, అడిషనల్ డిఆర్డిఓ పీడీ శిరీష, డీపీవో నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజలు వివిధ సమస్యలపై ప్రజావాణిలో అందించె అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 49 దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఇట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుల నుండి అర్జీలను కలెక్టర్ పి రాంబాబు, జెడ్పి సీఈఓ వివి అప్పారావు స్వీకరించారు. ప్రజావాణి కి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాల సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్దిదారుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని, సూర్యాపేట జిల్లాలోని రూరల్ ప్రాంతం నుండి 2,50,684, సూర్యాపేట అర్బన్ ప్రాంతం నుండి 58,378 జిల్లాలో మొత్తం 3,09,068 దరఖాస్తులు రావడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల ఇన్స్ట్రక్షన్స్ మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించాలని, ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమం వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుదారుడు కి సంబంధించిన అన్ని వివరాలు, అలాగే అర్హులైన దరఖాస్తుదారుడి ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫోటో, ఇంటి లోపల, బయట ఫోటోలు ,అలాగే కొత్తగా నిర్మించ తలపెట్టిన స్థలం దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ చివరికల్లా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీల పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, డిటిడిఓ శంకర్ ,డిఇఓ అశోక్ కుమార్, కలెక్టరేట్ సుదర్శన్ రెడ్డి, డిప హెచ్ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి శ్రీనివాస్ నాయక్, సిపిఓఎల్ కిషన్, ఎల్డీఎం బాపూజీ, ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారిని లత ,డీఎఫ్ఓ సతీష్ కుమార్, డిటిఓ రవికుమార్, డిడబ్ల్యూఓ నరసింహారావు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్



మాట్లాడుతూ దివ్యాంగులు అయినప్పటికీ కూడా వారు ప్రతిభలో ముందంజలో ఉన్నారని కొనియాడారు, దివ్యాంగులు తమ తమ ప్రతిపదతో వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, దివ్యాంగులు శరీర లోపమే కానీ మానసికంగా, స్థిరమైన ఆరోగ్యం కలిగి ఉంటారని అదనపు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులైన కానీ వారు పనిచేసిన తీరు ను ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రశంసించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని దినాలలో వంద రోజులు పూర్తిచేసిన దివ్యాంగులకు ప్రపంచ దివ్యంగుల దినోత్సవ సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా పని కల్పించిన ఏపీఓలకు, టిఏలకు, ఎఫ్ఏలకు, ఈసీలకు సమ్మానం, ప్రశంసా పత్రాలు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వీవి అప్పారావు, డిప్యూటీ సీఈవో శిరీష, డిపిఓ నారాయణరెడ్డి, డిడబ్ల్యూఓ నరసింహారావు, అడిషనల్ డిఆర్డిఓ సెల్ఫ్ రామ్ సురేష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, డిపిఎంలు, ఎస్ఆర్జిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెళ్లింట దొంగతనం



● రెండు తులాల బంగారం, పది పట్టు చీరలు చోరీ

నవతెలంగాణ-కోదాడరూరల్

పెళ్లింట దొంగతనం చోటుచేసుకున్న ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో శ్రీనివాసనగర్‌లో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కట్ట కొమ్ముగూడెం రోడ్డులో ఉన్న దశరథ అపార్ట్మెంట్స్‌లో జనార్దన్ రెడ్డి నివాసంలో ఇటీవల తన కుమార్తె వివాహం ఘనంగా నిర్వహించి అనంతరం వ్రతం అనంతరం నిద్ర మలుపులకి హైదరాబాద్ వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి సీసీ కెమెరాల వైర్లు తొలగించి బీరువా తలుపులు తీసి బీరువాలో ఉన్న రెండు తులాల బంగారం వస్తువులను, 10 పట్టు చీరలను, సుమారు 5000 రూపాయల నగదును దొంగలించినట్లు తెలిపారు. నగదు కోసం ఇంట్లో ఉన్న చిల్లర గురిగిని సైతం పగలగొట్టారు. గతంలో కూడా ఇదే అపార్ట్మెంట్లో దొంగతనం జరిగిందని స్థానికులు తెలుపుతున్నారు. విషయం తెలుసుకున్న టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి, క్లూస్ టీం సిబ్బందితో కలిసి పరిశీలించారు. అపార్ట్మెంట్లో అనేకమంది నివాసం ఉంటున్నారు. విషయం తెలుసుకున్న అపార్ట్మెంట్ వాసులు కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సుమారు ఐదు లక్షల రూపాయల విలువగల వస్తువులు చీరలు పోయినట్లు బాధితులు తెలుపుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరక కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు.

ఉద్యోగుల రిలే దీక్షలకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల శాంతియుత రిలే నిరాహార దీక్షలకు మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాలు సందర్శించి తమ మద్దతును తెలియజేశాయి. సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న అన్ని విభాగాలకు చెందిన కాంట్రాక్టు ఉద్యోగులను గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ వరకు రెగ్యులర్ చేసి వారికి న్యాయం చేయాలన్నారు. శాసన మండలిలో ఎమ్మెల్సీలతో మాట్లాడి వీరి సమస్యలు చర్చకు వస్తే వచ్చేలా చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదా గెజిటెడ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుగొండ శ్రీనివాస్ మండల్ నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వేముల శ్రీనివాస్ వెంకటయ్య అంకత శ్రీనివాస్ రాజశేఖర్ రెడ్డి లక్ష్మీకాంత్ కళింగ రెడ్డి వెంకటేశ్వర్లు చేపూరు నరసింహారావు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు సైదులు బ్రహ్మం రమేష్ ఎల్డీఏ అబ్దుల్ హలీం ఎం ఐ ఎస్ సమీనా పిటి ఐలు కామల్ల రాజు పాశం శేఖర్ రవి లక్ష్మి ఉషారాణి మున్ని బేగం విజయలక్ష్మి బాల సైదులు నాగేంద్రమ్మలు పాల్గొన్నారు

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



● కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్

నవతెలంగాణ-కోదాడ టౌన్

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలో నీ బాయ్స్ హై స్కూల్‌లో జిల్లా సైన్స్ అధికారి లామ్ దేవరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి బయో సైన్సు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలను అందజేసి మాట్లాడారు. విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చిన్ననాటి నుంచి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం విభాగంలో రేఖ శ్రీ ప్రథమ, నరేందర్ ద్వితీయ, తెలుగు మీడియం ప్రథమ నవ్యసుబ్బలక్ష్మి ద్వితీయ స్థానల్లో నిలిచారు.వీరికి ఈ నెల 18న సూర్యాపేట జిల్లా స్థాయిలో జరిగే బయోసైన్సు టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని తెలిపారు.ఇ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి, రాజు కె .అశోక్ గౌడ్, హేమలత, రాణి, కొండా వెంకన్న, రాపర్తి రామ నరసయ్య, ధనలక్ష్మి, బిందులత, వీర బ్రహ్మచారి, చిన్నప్ప, ముక్తార్, బడుగుల సైదులు, జానకిరామ్, ఎస్కే ఖాజా మియా పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

● జేఏసీ పాదయాత్రకు స్పందన

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చివేసేందు సోమవారం అధికారులు పనులు కూడా నుండి నూతనకల్ వరకు రోడ్డుపై ఉన్న గుంతలను మరమ్మతులు చేసేందుకు సోమవారం నుండి పనులు ప్రారంభించారు. రోడ్డు మరమ్మతులు చేపట్టాలంటూ ఆదివారం ఆత్మకూరు ఎస్ మండలం జేఏసీ కోటినాయక్తండా నుండి ముక్కుడిదేవులపల్లి స్టేజి సమీపం వరకు 12 కిలోమీటర్లు చేపట్టిన పాదయాత్రకు స్పందించి అధికారులు రోడ్డు మరమ్మతులను ప్రారంభించారు. రోడ్డు మరమ్మతులకు స్పందించిన ప్రజాప్రతినిధులు అధికారులకు ఆత్మకూరు ఎస్ జేఏసీసి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జీపీ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల



గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కల్లూరు మాజీ సర్పంచ్, సర్పంచ్ ల ఫోరమ్ జిల్లా నాయకులు పల్లెపంగు నాగరాజు అన్నారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్‌లను ముందస్తు అరెస్ట్ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏడాది గడుస్తున్నా రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం ఒక్క పైసా కూడ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసారు. మాజీ సర్పంచ్‌లను అర్థం చేసుకొని పెండింగ్ బిల్లులు ఇవ్వకపోతే ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితి వున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సొమారం మాజీ సర్పంచ్ వాడపల్లి రమణ నగేష్,దిర్శించర్ల మాజీ సర్పంచ్ మాగంటి మాధవి సైదులు, కందులవారి గుండెం మాజీ సర్పంచ్ వేము ప్రియాంక అనంతరెడ్డి, రోల్లవారి గూడెం మాజీ సర్పంచ్ షేక్ హుస్సేన్, మేడారం మాజీ సర్పంచ్ సుంకరబోయిన స్వాతి మధు పాల్గొన్నారు.

రైతులకు సేవ అందించడమే లక్ష్యం

● సొసైటీ అధ్యక్షులు గంట సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి



రైతాంగానికి అందించడమే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని గడ్డిపల్లి రైతు సహకార సంఘం అధ్యక్షులు గంటా సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా సోమవారం సంఘం కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తున్నామని తెలిపారు రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడమే కాక తక్కువ ధరలో అందిస్తున్నట్లు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు కావలసిన వనరులను సమకూర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొదట గడ్డిపల్లిలో రైతు సహకార సంఘాన్ని స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షులు అయిన స్వర్గీయ డాక్టర్ గంటా గోపాల్ రెడ్డి కి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు శానం వీరభద్రయ్య, డైరెక్టర్లు దొంగరి భద్రయ్య, బచ్చు కృష్ణయ్య, సంఘం సీఈవో బచ్చు సైదయ్య పాల్గొన్నారు.

ఇథనానల్ కంపెనీని రద్దు చేయాలని పాదయాత్ర

నవతెలంగాణ-మోతె

మండల పరిధిలోని రవి పహాడ్ గ్రామంలో నిర్మించిన ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 25వ తారీకు వరకు బాధిత గ్రామాల్లో మహా పాదయాత్ర నేటి నుండి ప్రారంభించనున్నట్లు జిల్లా కమిటీ సభ్యులు మట్టిపల్లి సైదులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహా పాదయాత్రను జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

11న ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-మునగాల

ఈ నెల 11 హైదరాబాదు రవీంద్ర భారతిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ అ సోసియేషన్ 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు ఆరె రామ కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి.నరసింహరావు అధ్యక్షత జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ హాజరవుతారని చెప్పారు. కావున ఈ కార్యక్రమాన్ని విచ్చేసి జయప్ర దం చేయాలని కోరారు. మరో ప్రకటనలో వయో వృద్ధుల భవనం నిర్మాణం కొరకు జిల్లా కేంద్రంలో 500 గజముల స్థలాన్ని మంజూరు చేయాలని కోరుతూ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందించినట్లు రామ కృష్ణా రెడ్డి తెలిపారు. బిల్డింగ్ కట్టుబడికి మరో 25లక్షలు మంజూరు చేయాలని కోరారు. ఆర్టీసిలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని సూచించారు.

తెలంగాణ తల్లి రూపం మార్చొద్దు

● బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల ఆలోచనల నుండి పుట్టుకొచ్చిందే ఇప్పుడున్న తెలంగాణ తల్లి విగ్రహమని, ఉద్యమ స్ఫూర్తి, మూర్తిభవించిన విగ్రహ రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ దుర్బుద్ధితో ముఖ్యమంత్రి చేసే కార్యక్రమం తప్ప దీనివల్ల ప్రజలకు ఒరిగేది ఏమి లేదని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు రాములుగౌడ్, దుర్గయ్య గౌడ్,పోలేపాక సోమయ్య,తునికి లక్ష్మి,జానీ, గోపగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.


మండల స్థాయిలో బయోసైన్స్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-అర్వపల్లి

మండల స్థాయిలో బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ స్థానిక ఎం ఆర్ సి భవన్ లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు . ప్రశ్న పత్రాలను మండల విద్యాధికారి గౌరవ శ్రీ బాలు నాయక్ ఆవిష్కరణ చేసి టాలెంట్ టెస్ట్ ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు నోముల వెంకటేశ్వర్లు, చల్ల వెంకటేశ్వర్లు, జటంగి నాగయ్య, ఈపూరి ఉపేందర్, వర్దెల్లి కృష్ణయ్య, వర్కలి గౌతమీ, ఏ . రేణుక, . రేణుక తదితరులు పాల్గొన్నారు

రిలే నిరాహార దీక్షకు టీఎస్‌యూటీఎఫ్ మద్దతు

నవతెలంగాణ-అర్వపల్లి



సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు మద్దతుగా టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జ్ ధరించి నిరసన వ్యక్తం చేశారు. మండల ప్రధాన కార్యదర్శి నోముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు, నాయకులు వర్ధెల్లి కృష్ణయ్య, ఈపూరి ఉపేందర్, జటంగి నాగయ్య మహిళా నాయకులు ఏ . రేణుక, సిహెచ్ .రేణుక అదేవిధంగా మండల సమగ్ర శిక్ష మండల కమిటీ అధ్యక్షురాలు నాగరాని మేడం, కార్యదర్శి చంద్రకళ సభ్యులు లలిత, కవిత, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళాశక్తి లబ్ధిదారులకు యూనిట్ల పంపిణీ

నవతెలంగాణ-పెన్ పహాడ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళాశక్తిలో భాగంగా మండల పరిధిలోని దుపహాడ్ గ్రామానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు స్త్రీనిధి, బ్యాంక్ లింకేజ్ మరియు వాళ్ళ విఓ సొంత ఋణం నుండి ఒక్కక్కరికి 35 నుండి 50 పెరటి కోళ్ళ(నాటుకోళ్ళు) ఏపిఎం ధరావత్ అజయ్ నాయక్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనిట్ల లబ్ధిదారులు పంపిణీ చేసిన యూనిట్లతో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సీసీలు షేక్ ఆశ, తాల్లపల్లి కళ్యాణి, విఓఏలు శ్రీనివాస్, పద్మ, సునీత, మమత, సరిత, విజయ, మధు, స్రవంతి, ఊర్మిళ, నీలా, శ్రీను, మరియు లబ్ధిదారులు,

'సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలి'



నవతెలంగాణ-మునగాల

మునగాల సింగిల్ విండో అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంఘం చైర్మన్ కందిబండ సత్యనారాయణ కోరారు. సోమవారం ప్రజాపాలన విజయోత్సవాలను సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం పరిధిలోని 407మంది రైతులకు స్వల్ప కాలిక రుణాల కింద 2కోట్ల 70లక్షల 67 వేలు, దీర్ఘ కాలిక రుణాల కింద 82మంది రైతులకు రూ.3 కోట్ల 65 లక్షల 38 వేలను అందించిన ట్టెర్లు తెలిపారు.రుణమాఫీ కింద 210 మంది రైతులకు 1కోటి 32 లక్షల 75 వేల ఐదు వందలు,ఇ ప్పటి వరకు 183 మంది రైతులు నుంచి సన్నరకం ధాన్యం కొనుగో లు చేసి వారి ఖాతాల్లో 1కోటి94 లక్షల నగదును జమ చేసినట్లు ఆయన తెలిపారు.1కోటి 8లక్షల 91వేల ఎరువుల అమ్మకాలను నిర్వహించినట్లు తెలిపారు. రై తాంగానికి ఎరువులు విత్తనాలు వ్యవసాయ రుణాలు అందించే దానిలో సంఘం ముందు భాగాన వుందని గుర్తు చేశారు.సంఘ పు రోభివృద్ధికి పాటు పడుతున్న రై తులకు, డైరెక్టర్లకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్ట ర్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షు లు దేవరం వెంకటరెడ్డి,డైరెక్టర్లు భూక్యా చంద్రు,దేవినేని వీర బద్ర రావు,కాసర్ల సక్కుబాయమ్మ,బే తం చెన్నారెడ్డి,కాసర్ల అంజయ్య, సంఘ సిఈఓ బసవయ్య పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి: సింగిల్ విండో చైర్మెన్ చంద్రయ్య

రైతులందరికి రుణమాఫీ వర్తింప జేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కొక్కిరేణి సింగిల్ విండో చైర్మెన్ చందా చంద్రయ్య కోరారు. సోమవారం పీఏసీఎస్ కార్యాలయంలో ప్రజాపాలన విజయోజత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి రైతు భరోసాను వెంటనే విడుదల చేయా లని సూచించారు. తమ సంఘం పరిధిలో రైతులకు స్వల్ప కాలిక దీర్ఘకాలిక రుణ సహాయంతో పాటు సకాలంలో ఎరువులను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తిమ్మా రెడ్డి చెన్నారెడ్డి, డైరెక్టర్లు తిమ్మా రెడ్డి వీర రాఘవరెడ్డి,పచ్చిపాల శీను,సంఘం ఇన్ చార్జి సిఈఓ గల్లా సుధాకర్, సిబ్బంది చందా ప్రవీణ్ పాల్గొన్నారు.



వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం కమిటీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలోని వయో వృద్ధుల, మహిళ, శిశు , దివ్యాంగుల, ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-2007 రూల్స్ - 2011 ప్రకారం రూల్ 23 ననుసరించి వయో వృద్ధుల జిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని మహిళ శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన వయో వృద్ధులు సంక్షేమం కోసం పని చేసే స్వచ్ఛంద సంస్థలు నియమాలను అనుసరించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మొదటి కేటగిరీ ముగ్గురు సభ్యులు వయో వృద్ధుల సమస్యలు, సేవల కొరకు పని చేసే స్వచ్ఛంద సంస్థ అయిన (ప్రభుత్వం గుర్తించిన) సంబందించిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందులో మహిళ అభ్యర్థి ఒకరు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. రెండవ కేటగిరీలో వయో వృద్ధుల సమస్యల పైన అవగాహన, సేవ దృక్పథం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వయో వృద్ధులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ నెల 16 సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత అన్ని ధ్రువ పత్రాలతో సంక్షేమ శాఖ నందు దరఖాస్తు చేసుకొని ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హతగల వయో వృద్ధుల జిల్లా కమిటీని ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులు వరినాట్ల పరిశీలన



నవతెలంగాణ-నేరేడుచర్ల

కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి ఆధ్వర్యంలో మిషన్ ట్రాన్స్ప్లాంటిన్ ద్వారా వరి నాట్లు వేసే పద్ధతిని బీఎస్సీ అగ్రికల్చర్ మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు ట్రైనింగ్‌లో భాగంగా సోమవారం మండలంలోని కమలానగర్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెషీన్ ట్రాన్స్ప్లాంటిన్ ద్వార నాట్లు వేసే ఖర్చు ఎకరంకి 4000/-రూ మరియూ గంటలో ఒక ఎకరం పూర్తి అవుతోందన్నారు . ప్రత్యేక పద్దతిలో పండించుకున్న నాట్లను మెషిన్ ట్రాన్స్ప్లాంటిన్ ద్వార భూమిలో ఎలా వేయాలో తెల్సుకున్నారు. ఈ పద్దతి ద్వార మొక్కలు గట్టిగ భూమిలోపలికి వెళతాయని, విత్తన రేటు 10-15కిలోలు ఎకరం.1, ఎకరంకి 80-90 ట్రేలు పడతాయని, ఒక్క ట్రే 250 గ్రాములు ఉంటుందన్నారు. మొక్కకు మొక్కమధ్య అంతరం 18 సెం.మీ వరుసకు మధ్య అంతరం 1 ఫీట్ ఉంటుందన్నారు. విత్తన రకం జేఎస్ఆర్-జేఎస్ఆర్ వెరైటీ సుడిదోమ, కాండం తోలుచు పురుగు, బ్లాస్ట్ కి నిరోధక శక్తి ఉంటుందనే విషయాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు శ్రీనివాస్ రెడ్డి ,విద్యార్థులువి. చందన ఎం.భావనా రెడ్డి ఆర్.హర్ష శ్రీ, అలియా బేగం జె.అలేఖ్య, వై.వర్ష, వి.అక్షయ పాల్గొన్నారు.

ప్రభుత్వంపై అసత్య ప్రచారం మానుకోవాలి

● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రెస్ కన్వీనర్ కందుకూరి లక్ష్మయ్య

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఒక సంవత్సరం అయి అంగరంగ వైభవంగా సంబరాలు జరుపుకుంటుంటే కళ్ళమంటతో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం ప్రెస్ కన్వీనర్ కందుకూరు లక్ష్మయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ తల్లి విగ్రహం పై అనవసర రాద్ధాంతం తగదన్నారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారంలోకి వచ్చి సంవత్సరంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాం అని,ఇక రెండవ సంవత్సరంలో అభివృద్ధి లో వేగం పెంచుతామని ధీమా వ్యక్తం చేశారు. అధికారం కోల్పోవడంతో బి.ఆర్.ఎస్ నాయకులు దిక్కు తోచని స్థితిలో ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, లా అండ్ ఆర్డర్ దెబ్బతినేలా రెచ్చగొట్టే విధంగా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నాడు బెడ్ రూం తలుపులు బద్దలు కొట్టి, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి రేవంత్ రెడ్డి ని అరెస్టు చేయలేదా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజలకు కట్టుబడి బాధ్యతగా వ్యవహరించాలని, ప్రభుత్వానికి మంచి చెడు సూచనలు చేయాలని అన్నారు. పోలీసు రాజ్యం నడుస్తుంది అంటున్న బీఆర్ఎస్ నాయకులు నాడు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెడ్ రూమ్ తలుపులు పగలగొట్టి అరెస్టు చేయలేదా అని, అలాంటివారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించేది అని మండిపడ్డారు.



నేషనల్ మార్షల్‌ఆర్ట్స్‌లో గోల్డ్ మెడల్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



నేషనల్ ఫస్ట్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ 2024 కాంపిటేషన్‌లో మోతె మండలం రావి పహాడ్ గ్రామానికి చెందిన కుశనపల్లి చిరంజీవి సునీతల కుమార్తె ఫిఫ్త్ క్లాస్ చదువుతున్న కుశనపల్లి ఉదయశ్రీ ఈనెల 8 ఆదివారం హైదరాబాదులోని కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి స్టేడియంలో అండర్ 12 ఇయర్స్ ఎల్లో బెల్ట్ క్యాటగిరి మార్షల్ ఆర్ట్స్ మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించిందని ఆ విద్యార్థి తల్లిదండ్రులు అన్నారు. మా పాప ఈ మెయిల్‌లో సాధించడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ శుభాకాంక్షలు

నవతెలంగాణ-బొమ్మలరామారం



సచివాలయంలో ఏర్పాటు చేయబోయే తెలంగాణ తల్లి నూతన విగ్రహావిష్కరణ సోమవారం సెక్రెటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సందర్భంగా బొమ్మలరామారం మండల ప్రజలకు హాజీపూర్ తాజా మాజీ సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆకుపచ్చ రంగు చీరలో తెలంగాణ తల్లి రూపం, చేతిలో మొక్కజొన్న, వరి కంకులు, మెడలో 3 ఆభరణాలు, కాళ్లకు మెట్టెలు, పట్టీలు పెట్టిన ఈ కొత్త విగ్రహం రాష్ట్ర ప్రజలను ఆకట్టుకుంటుందన్నారు.

చెరువులు నింపేందుకు కాలువల పరిశీలన

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాలతో సోమవారం జనగామ జిల్లా బచ్చన్నపేట డీఈ అంజయ్యతో కలిసి ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలోని చెరువులను నింపడానికి కాలువలను మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, కొలనుపాక మాజీ సర్పంచ్ మోత్కూర్ ఐలయ్య కాలువలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ మామిడాల నర్సింహులు, చాడరాజు, ఇమ్రాన్‌ఖాన్, వెంకటేశ్వరరాజు, నాగరాజు, అఖిల్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలు సహకరించాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఇందిరమ్మఇండ్ల సర్వేకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ హనుమంతరావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తులలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పథకానికి ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారి వివరాల సేకరణను మొబైల్ యాప్ లో పొందుపరచడానికి ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని , జియో టాకింగ్ ద్వారా ఫోటో తీసుకోబడుతుందన్నారు.గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వచ్చే సిబ్బందికి ఇంటి స్థల ధ్రువీకరణ పత్రాలను, లబ్దిదారుల ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డ్ వివరాలు, కచ్చితమైన సమాచారం అందించాలని కోరారు. ఏమైనా సందేహాలు ఉంటే గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపీడీఓలను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా జిల్లా కలెక్టరేట్‌లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 08685293312ను సంప్రదించవచ్చని తెలిపారు.

ఎన్ఎస్‌యూఐ పట్టణ, మండల అధ్యక్షుల ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎన్ఎస్‌యూఐ ఆలేరు మండల, పట్టణ అధ్యక్షులుగా గంధమల్ల నవీన్, ఊత పవన్ సోమవారం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో సహకరించిన , రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్‌బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, డీసీసీ అధ్యక్షులు అండం సంజీవరెడ్డి, పీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్, కాంగ్రెస్ అధ్యక్షులు ఎజాజ్, కొండరాజు వెంకటేశ్వరరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలకేంద్రానికి చెందిన చేపూరి వెంకటేశ్వర్లు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతిచెందారు.సోమవారం స్థానిక శివాలయం కాలనీవాసులు వెంకటేశ్వర్లు మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించి మృతుని కుటుంబాన్ని పరా మర్శించారు.కుటుంబానికి రూ.7500 ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నంగునూరి రమేష్, చెరుకు మల్లేష్, యాసగోవర్ధన్ రెడ్డి, మక్తాల అనిల్‌చంద్రకాంత్, పైళ్లసత్తిరెడ్డి, మద్దెలమల్లేశం, నంగునూరిశివ,సింగిరెడ్డి మనోహర్‌రెడ్డి, దంతూరిమల్లేష్, చెరుకుమహేష్, వీరసరుపు సతీష్,సోమశెట్టి నవీన్, యాసతిరుమల్‌రెడ్డి,యాస శేఖర్‌రెడ్డి, ఎల్లబోయిన మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే అవినీతి నిర్మూలన సాధ్యం

నవతెలంగాణ-భువనగిరి

అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తేనే, అవినీతి నిర్మూలన సాధ్యం అవుతుందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 2023 సంవత్సరం ప్రపంచ అవినీతి సూచీ ప్రకారం 180 దేశాల్లో భారతదేశం 93 వ స్థానంలో ఉందని ఆయన అన్నారు. డెన్మార్క్ దేశం అవినీతి రహిత దేశంగా మొదటి స్థానంలో ఉండగా, న్యూజిలాండ్ మూడో స్థానంలో, సింగాపూర్ ఐదో స్థానంలో ఉన్నాయన్నారు. అవినీతి అనగా కేవలం డబ్బు ఇవ్వడం ఒక్కటే కాదని, ఎవరి పని వారు సక్రమంగా చేయకపోవడం అవినీతితో సమానమన్నారు.అవినీతి చాలా ప్రమాదకారి అని, అవినీతి వల్ల పేద ప్రజల జీవన ప్రమాణాలు దిగజారిపోతాయన్నారు. సమాజంలోని నిజాయితీపరులను గుర్తించి ప్రోత్సహించడం, వారికి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా అవినీతిని నిర్మూలించవచ్చన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత మల్లేశంకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా, హైదారాబాద్ అమీర్‌పేటలో సోమవారం కమ్మ సంఘం ఆధ్వర్యంలో చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదగా ఆలేరు పట్టణానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశంను శాలువాతో సన్మాని ంచారు.మెమోంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

యువజనకాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేశ్‌కు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన బల్ల మహేష్‌నేతను సోమవారం కాంగ్రెస్ మండలనాయకులు సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్యగౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, సిల్వేరు బాల్ రాజు గౌడ్ నెమిల కేదారి, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రేగు సిద్ధులు, వైరాగ్యం చంద్రశేఖర్, పొట్టబత్తిని భద్రయ్య, జిల్లా మండల నాయకులు రాంజీ నాయక్ బసవరాజు గౌడ్ చిమ్మి సత్యనారాయణ గౌర భిక్కయ్య మహిళా మండల అధ్యక్షురాలు నాగారం రేణుక విజయలక్ష్మి భాయి, ఉమా విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు వేయాలని సీపీఐ(ఎం) పాదయాత్ర

- మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని పాదయాత్ర
- మండల పరిషత్, పంచాయతీరాజ్ కార్యాలయం ఎదుట ధర్నా, వినతి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని, మునిపంపుల గ్రామం నుండి పల్లెపహాడ్ వరకు గుంతల మయంగా మారి అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు పునర్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) మునిపంపుల గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మునిపంపుల నుండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వరకు మునిపంపుల గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు.ఎంపీడీవో, మండల పరిషత్ కార్యాలయాల ఎదుట ధర్నా, అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు ఉన్న మట్టి రోడ్డు వర్షం వస్తే చిత్తడి, చిత్తడిగా మార్తుందన్నారు.ఆ రోడ్డుపై ప్రయాణాలు నరక కోపంగా మారుతున్నాయన్నారు.నిత్యం వందలాది వాహనాలు, వేలాదిమంది ప్రయాణికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, గీత కార్మికులు, మత్స్యకారులు ఈ రోడ్డు వెంట రాకపోకలు సాగిస్తారని ఆయన తెలిపారు.



ముఖ్యంగా అనాది కాలంగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న బోటిమీదగూడంలో స్థిర నివాసం ఏర్పరచుకుని బుడగ జంగాలు జీవనం సాగిస్తున్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా అత్యంత అధ్వానంగా తయారైన మట్టి రోడ్డు రూపురేఖలు మారలేదన్నారు. చినుకు పడితే నేలంతా బురదమయంగా మారి గుంతలతో ప్రయాణం ఇబ్బంది అవుతుందన్నారు. బోటిమీద గూడం మీదుగా సుమారుగా దారివెంట లక్ష్మాపురం నుండి ఈ ప్రాంత ముఖ్యమైన దేవస్థానం వేములకొండకు పరిసర గ్రామాలకు ఇదే ప్రధాన రహదారన్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణికులు, వాహనాలు, గ్రామస్థులు రేయి, పగలు తిరుగుతుంటారన్నారు. రోడ్డు ప్రమాదకరమైన గుంతలు ఏర్పడటంతో కనీసం ద్విచక్ర వాహనం పోలేని పరిస్థితి ఉందన్నారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో దశలవారీగా గత కాలం నుండి ఉద్యమాలు నిర్వహిస్తున్న మన్నారు. ఉద్యమాలు నిర్వహిస్తున్న సందర్భంలో నాలుగు కోట్లు సాంక్షన్ అయిందని పంచాయతీరాజ్ అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు అమలు కావడం లేదన్నారు. కాబట్టి వెంటనే నిధులు కేటాయించి బీటీ రోడ్డు వేయాలన్నారు.అదేవిధంగా రామన్నపేట నుండి పల్లెపహాడ్ వరకు రోడ్డుకు గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వెంటనే రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యుడు జల్లెల పెంటయ్య జెండా ఊపి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు జంపాల అండాలు, మాజీ ఎంపీటీసీ మేకలకృష్ణ, తోలుపునూరి శ్రీనివాస్, నోముల రమేష్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్, నాయకులు తాళ్లపల్లి జితేందర్, తలుపునూరి చంద్రశేఖర్, బూడిద బిక్షం, ఉంద్రాతి నర్సింహ, జంపాల ఉమాపతి,





పులిపాలుపుల నాగార్జున, మేడి బాషయ్య కుక్కడుపు స్వామి, గంటెపాక శ్రీకృష్ణ, తాళ్లపల్లి హేమలత, బొడ్డుపల్లి సంధ్య, బూడిద లక్ష్మి, ఎడ్ల ధనమ్మ, అశ్విని, తుర్కపల్లి నరేష్, పోగుల ఉపేందర్, జోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

- రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 15, 16, 17వ తేదీల్లో చౌటుప్పల్ ఎస్ఎంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు.సోమవారం భువనగిరి జిల్లాకేంద్రంలో సీపీఐ(ఎం) పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీని ఆ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభించారు. ఈ బైక్‌ర్యాలీ హైదరాబాద్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ మీదుగా ప్రిన్స్



బొమ్మలరామారంలో..

చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె



భువనగిరిలో...

మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న పార్టీ సీపీఐ(ఎం)మాత్రమేనన్నారు.జిల్లా సమగ్ర అభివృద్ధిలో ప్రజల పక్షాన సమరశీలంగా సీపీఐ(ఎం) ఎర్రజెండా ఉద్యమించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, నాయకులు ఎదునూరి మల్లేశం, కొండ అశోక్, వనంరాజు, బందెల ఎల్లయ్య, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, చింతల శివ, లావుడియా రాజు, ఈర్ల రాహుల్,సలీం, మాటూరి కవిత, భాగ్య, వెంకటేష్, మైసయ్య, సుందరయ్య, లక్ష్మీ నరసయ్య, ఎల్లయ్య, విష్ణు, కృష్ణ,భాస్కర్ ,పోచయ్య, కిష్టయ్య బాల నరసింహ పాల్గొన్నారు.

15న జనజాతర బహిరంగసభను జయప్రదం చేయాలని బైక్‌ర్యాలీ

భూదాన్‌పోచంపల్లి : ఈనెల 15న చౌటుప్పల్‌లో జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మున్సిపల్.పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల, పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి, దుబ్బాక జగన్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం)అని తెలియజేశారు.మోడీ దేశంలో అధికారంలోకి వచ్చిన నుండి రైతులకు, కార్మికులకు, ప్రజలకు నష్టం చేసే విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు.మోడీ కార్పొరేట్ అనుకూలవిధానాలు అవలంబిస్తుందన్నారు.నేడు దేశంలో నిరుద్యోగం పెంచుతుందని, పేదరికం కూడా మరింత పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రోజురోజుకు నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని వీటన్నంటికీ కారణం ప్రభుత్వ విధానాలన్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా,రాష్ట్ర , జాతీయ మహాసభలు జరుగు తున్నాయని ఈ మహాసభలలో ప్రజా సమస్యలు చర్చించి బవిష్యత్ పోరాటాలు నిర్ణయిస్తారని తెలియజేశారు.ఈనెల 15,16,17వ తేదీల్లో జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల15న చౌటుప్పల్‌లో జనజాతర బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, బుచ్చిరెడ్డి,మండల, పట్టణ కమిటీ సభ్యులు కృష్టారెడ్డి, కలుకూరిభిక్షపతి, కోటఅశోక్, పత్తి భిక్షపతి, కోడెబాలనర్సింహ, బుగ్గ లక్ష్మయ్య,వడ్డేపల్లి యాదగిరి, మల్లారెడ్డి, వెంకటేష్ ,వీరారెడ్డి, చంద్రారెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..

బొమ్మలరామారం:సీపీఐ(ఎం) మూడవ యాదాద్రి భువనగిరి మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరిపాండు కోరారు. మండల కేంద్రంలో సోమవారం జిల్లామహాసభల విజయవంతం కోసం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈనెల 15,16,17వ తేదీలో చౌటుప్పల్‌కేంద్రంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి ర్యకలశ్రీశైలం, మండలకమిటీ సభ్యులు దేశెట్టి సత్యనారాయణ, సాయి, స్వామి, రమేష్, నరేష్, బాల్ నరసింహ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బాల మల్లేశ్ త్యాగాలు మరువలేనివి

నవతెలంగాణ-భువనగిరి

బాల మల్లేష్ అకాల మరణం తెలంగాణ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. సోమవారం ఆ జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడారు. చిన్ననాటి నుండి బాల మల్లేష్ ఏఐఎస్ఎఫ్ ఉద్యమాల నుండి వెలుగులోకి వచ్చి ప్రజాసంఘాలలో నిర్మాణాత్మకమైన పాత్ర వహించారని రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కార్యదర్శి వర్గ సభ్యునిగా కొనసాగారన్నారు.. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా



అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ సిపిఐపట్టణ కార్యవర్గ సభ్యులు చింతల పెంటయ్య, నాయకులు చిక్క నరసయ్య, ఎండి బాబా, గుజ్జ సత్యనారాయణ, సుమన్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : సీపీఐ రాష్ట్ర నాయకులు బాల మల్లేష్, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్‌ల పార్టీకి ప్రజలకు చేసిన సేవలు ప్రశంసనీయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. ఇరువురు నేతలు ఇటీవల మృతి చెందగా , ఆలేరు మండలకేంద్రంలో సోమవారం వారి చిత్రపటాలకు ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు. బాలమల్లేశ్ హైదరాబాదు విద్యార్థి నుండి అంచెలంచెలుగా ఎదిగి యాప్రాలలో రంగారెడ్డి జిల్లా సిటీ మధ్యన ఉన్న పేదలకు ఇంటి స్థలాలు ఇప్పించి ప్రజల పక్షాన నిలిచి పోరాడారని గుర్తు చేశారు.సీపీఐఖమ్మం జిల్లా జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లాలో పోరాటాలు నడిపిన చరిత్ర ఉన్న నాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చెక్కవెంకటేష్, ఆయిలిసత్తయ్య, సత్యనారాయణ, మాటూరు జానమ్మ, కనకయ్య పాల్గొన్నారు.

ఏడాదికే కాంగ్రెస్ నాయకులకు అహంకారం పెరిగింది

- గుట్ట వైద్య కళాశాల కొడంగల్‌కు వెళ్ళింది బాజాప్తా నిజం
- నా ఒత్తిడితోనే మళ్లీ యాదాద్రికి వైద్య కళాశాల
- కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులతోనే ఆలేరు నియోజకవర్గానికి సాగునీరు
- తపస్‌పల్లి నుండి రాజపేట మండలానికి నీళ్లు తెస్తే బీఆర్ఎస్ టికెట్ అడగను
- ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

అధికారంలోకి వచ్చి ఒక్క ఏడాది పూర్తవ్వగానే కాంగ్రెస్ నాయకులకు అహంకారం పెరిగిందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే,మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆరోపించారు.సోమవారం గుట్టలో ఆమె ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలేర్‌ను అభివృద్ధి చేశామన్నారు.ఏడాది పాలనకే కాంగ్రెస్ చాలా గొప్పలు చెబుకుంటుందని విమర్శించారు. 2014కు ముందు నీళు, నిధులు, నియమకాలతో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందని సాగు, తాగు జలాలు తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు.నేడు కండ్లకు కట్టినట్లుగా అభివృద్ధి ప్రజలకు కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో 12,700పై చిలుకు గ్రామాలకు పంచాయతీ సెక్రెటరీలను నియమించింది కేసీఆర్ అని,పదేండ్ల పాలనంలో ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వండిపెడితే వడ్డించేందుకు కాంగ్రెస్ చేతన కావడం లేదని దుయ్యబట్టారు.కేసీఆర్ వైద్య, విద్య ఉక్రెన్, చైనాకు వెళ్లి చదవకుండా ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేశారన్నారు.యాదాద్రీశుడి పేరుతో యాదగిరిగుట్ట మండలంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు మంజూరి ఇచ్చారన్నారు.ఇందుకు 162 జీఓతో సెప్టెంబర్ 2023లో రూ.183కోట్ల మంజూరు వచ్చిందన్నారు. మెడికల్ కాలేజీ కొడంగల్ కి పొయిందని ప్రచారం కాదని అది బాజాప్త నిజం అన్నారు.కొడంగల్‌కు తీసుకుపోవద్దని నేటి వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహకు వినతిపత్రం ఇచ్చామన్నారు.దీంతో ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంత్రి కోమటిరెడ్డిని వేడుకున్నాడన్నారు.యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాల ఉందంటే ఆ ఘనతతమదేనన్నారు.16 సెప్టెంబర్ 2023లో 433పోస్టులు మంజూరి ఇచ్చారని బీఆర్ఎస్ ప్రభుత్వ ఆస్పత్రికి 300పడకలు, 100సీట్లు తీసుకువస్తే.. నేడు కాంగ్రెస్ 220పడకలుకు తీసుకువచ్చి, 50ఎంబీబీఎస్ సీట్లకు తగ్గించిందని దీనిపై చర్చకు కాంగ్రెస్ సిద్ధమా అని సవాల్ విసిరారు.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటాలు చేశాం. ఇప్పుడు ఈ ప్రాంత అన్యాయం చేస్తే ఊరుకుంటామా అన్నారు.



అమృత్ స్కీంలో భాగంగా యాదగిరిగుట్టకు రూ.38కోట్లు ఆలేరు మున్సిపాలిటీకి రూ.18కోట్లు మంజూరయ్యాయని, కానీ పనులు మీదమీదనే చేపడుతున్నారన్నారు.పదేండ్లలో పార్టీలకతీతంగా అభివృద్ధి చేశామని,మేము వ్యక్తిగతంగా విమర్శించాల్సిన అవసరం లేదన్నారు.ఈ ప్రాంత అభివృద్ధే మా సంకల్పమన్నారు.ఆలేరులో 579 చెరువులను మిషన్ కాకతీయ ద్వారా బాగు చేయించమని కరువు నేలపై కేసీఆర్ ఆధ్వర్యంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువులను రూ.289కోట్లతో బాగు చేశామన్నారు. శామీర్‌పేట, ఆలేరు వాగు, బిక్కేరు వాగు, బునాదిగాని కాల్వలపై 43చెక్ డ్యామ్ లను మంజూరీ చేసి నిర్మించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు.గోదావరి జలాలు ప్రతి గ్రామానికి అందాలని పని చేశామని,బునాదిగాని కాల్వకు రూ.56లక్షలు సొంత నిధులతో పనులు చేశామన్నారు.గంధమల్లను 9.86టీఎంసీతో రిజర్వాయర్ చేయాలని కేసీఆర్ ఆలోచించారు. కానీ దానిని 4.28టి.ఎం.సీతో తగ్గించారన్నారు.తప్పనిసరి అవసరాన్ని బట్టి కుదించారని గంధమల్ల ఊరు పోతుందనే ఆలోచనతో ఒక్క నిర్మాణం పోకుండ చివరకు దానిని రూ.575కోట్లతో 1.41టీఎంసీకి తగ్గించామన్నారు.తప్పాస్‌పల్లి నుండి రాజపేటకు నీళ్ళు తీసుకువస్తే మళ్లీ కూడా పోటీ చేయనన్నారు.2018లోనే గుండాల మండలం 21గ్రామాల్లో చెరువులను కేసీఆర్ ఆశీర్వాదంతో హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి సహకారంతో గోదావరి జలాలను నింపామన్నారు. కొండపోచమ్మ రిజర్వాయర్ వద్ద పూజలు చేసి గేట్లు ఎత్తి బొమ్మలరామారం 14, తుర్కపల్లిలో 16 చెరువులను నింపామన్నారు. తాము ప్రొసిడింగ్‌లకే పరిమితం కాలేదు.. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేశామన్నారు.2014కు ముందు ఆలేరు ఎలా ఉంది. పదేండ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో చూడలన్నారు.42గ్రామ పంచాయతీలకు రోడ్లు లేవని ఆ 42 గ్రామాలకు రోడ్లు వేశామని,ఈ రోజు బీటీ రోడ్లు లేని గ్రామాలు నియోజక వర్గంలో లేవన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి పాలన నిర్లక్ష్యం, నిర్బంధాలు, నిరసలు ఉన్నాయన్నారు ఈ సమావేశం లో డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి,నార్మాక్స్ మాజీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి ఆలేరు మున్సిపల్‌చైర్మెన్ వస్పర్ శంకరయ్య,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య,నరేందర్‌రెడ్డి, ఖలీల్,యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు పల్లా వెంకటరెడ్డి,గాదెపాక నాగరాజు, మల్లేష్‌యాదవ్,మిట్ట వెంకటయ్య,పాపట్ల నరహరి, నర్సింగరావు, గడ్డం చంద్రం ,పేరబోయిన సత్యనారాయణ,బీమగాని నర్సింహ, కృష్ణంరాజు,సయ్యద్‌బాబా, పత్తి వెంకటేశ్ పాల్గొన్నారు.

ఘనంగా రామచంద్రారెడ్డి 37వ వర్ధంతి

నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి



ఆచార్య వినోబాభావే అడగగానే తనకున్న భూమిలో 100 ఎకరాలు భూమి.దానంగా ఇచ్చి, భూదానో ద్యమానికి నాంది పలికిన భూదాత వెదిరే రామచంద్రారెడ్డి 37వ వర్ధంతిని సోమవారం స్థానిక వినోబాసేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా స్థానిక పర్యాటకకేంద్రంలో గల రామచంద్రారెడ్డి విగ్రహానికి స్థానిక కౌన్సిలర్ మోటే రజిత రాజుతో పాటు సంఘ ఉపాధ్యక్షుడు కొయ్యడ నరసింహగౌడ్, ప్రధాన కార్యదర్శి ఏషాల మురళి,భారత భాస్కర్, ఏ.వెంకటేష్ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి మంచి ఆదరణ

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని ఆ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. లక్కారం గ్రామంలో మూడు పర్యాయాలు సర్పంచ్‌లు టీడీపీ అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు. దండుమల్కాపురం గ్రామం నుండి వచ్చే కాల్వ ద్వారా లక్కారం చెరువులోకి నీరు వచ్చే విధంగా ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి వెంకటేశ్ గౌడ్, నాయకులు పాశంరఘుపతి, గోగినేని కృష్ణతేజ, జాజుల శ్రీనివాస్, నారగోని నర్సింహా, అంజయ్య, పెద్దిరెడ్డి వెంకటేశం, నారగోనిశారద, పాపమ్మ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ పథకంలో నగదు బదిలీ ప్రారంభించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రెండో విడత గొర్రెల పంపిణీ వెంటనే ప్రారంభించి నగదుబదిలీ ద్వారా అమలు చేయాలని కోరుతూ సోమవారం గొర్రెల మేకల పెంపందార్ల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కె.గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడారు.గత ప్రభుత్వం 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో రెండవ విడతగా జిల్లాలో 13000 యూనిట్లు రావాల్సి ఉందన్నారు.ప్రభుత్వాలు గొల్ల కురుమలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని విమర్శించారు.జిల్లాలో 342 మంది రూ.43,750 చొప్పున మూడేండ్ల కింద డీడీలు తీసి కలెక్టర్ ఖాతాలో జమ చేయగా ప్రస్తుత ప్రభుత్వం వారికి డబ్బులు తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పెంపకం దారులు అనేక సంవత్సరాలు పోరాటం చేసి సాధించుకున్న 559,1016 జీవోలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా పశుసంవర్ధక శాఖలో ఉన్న ఖాళీగా 42 పోస్టులు భర్తీ చేయాలని కోరారు. పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, సహాయ కార్యదర్శులు కొండే శ్రీశైలం,జోగు శ్రీనివాస్,సంఘం సీనియర్ నాయకులు చేగూరినర్సింహ,జిల్లా కమిటీ సభ్యులు పాకజహంగీర్, తుమ్మేటి బాలకృష్ణ, మన్నెబోయినరాజలింగం,నారి వెంకటేశం,కడెం బీరప్ప ఉన్నారు.



గ్రామాభివృద్ధి పనులు ప్రారంభించాలని ఎంపీకి వినతి

నవతెలంగాణ-అర్వపల్లి

మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధి పనుల ప్రారంభించి మండల అభివృద్ధి కృషి చేయాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. నల్లకుంట చెరువు నుండి యాదవుల ఆరాధ్య దైవమైన చౌడమ్మ గుడి వరకు బీటీ రోడ్డు నిర్మాణం. జాజిరెడ్డిగూడెం గ్రామం నుండి పర్యాయ పల్లి స్టేజ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం. జాజిరెడ్డిగూడెం నుండి కొత్తగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం, జాజిరెడ్డిగూడెంలో డ్రైనేజీ నిర్మాణం, దర్గా వరకు రోడ్డు నిర్మాణం ఆయనకు తెలియజేశామన్నారు. త్వరలో మండలంలోని గ్రామాల అభివృద్ధికి నిలిచిపోయిన పనులను పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు కలకుండా చూస్తామన్నారు అనితెలియజేశారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోర పాక సత్యం, ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సిగ నజీర్ గౌడ్ సేవాదళ్ బొర్ర గిరిబాబు, మండల నాయకులు బౌరోజు ఉపేందర్ బొల్లం సైదులు, మామిడి రాజ్ కుమార్ మామిడి రాజలు ఉన్నారు.

4

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

మంగళవారం | డిసెంబర్ 10, 2024 | www.navatelangana.com

'మంత్రి ఉత్తమ్‌పై విమర్శలు తగదు'

నవతెలంగాణ-కోదాదరూరల్

తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిపై విమర్శలు తగదని, మంత్రిని విమర్శిస్తే కార్యకర్తలు ఊరుకోరని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి సుధీర్ హెచ్చరిస్తూ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో కోదాడ, హుజూర్ నగర్ తోపాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక దివాలా తీసాయని విమర్శించారు. ఐదు సంవత్సరాల క్రితం ఎమ్మెల్యేగా ఉండి బొల్లం మల్లయ్య ఎన్ని కోట్ల రూపాయలు నిధులు కోదాడకు తీసుకువచ్చి ఎంత అభివృద్ధి చేసారో నియోజకవర్గ ప్రజలకు తెలుసు అన్నారు. మంత్రి, ఎమ్మెల్యేపై అనవసర ఆరోపణలు మానుకోవాలన్నారు.

జిల్లా సహకార అధికారి కార్యాలయంలో 15 ఖాళీలు

- జిల్లా సహకార సంఘాల అభివృద్ధికి కృషి
- సహకార అధికారి శ్రీధర్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్


యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా సహకార అధికారి కార్యాలయంలో మొత్తం 39 మంది అధికారులు సిబ్బంది పనిచేయాల్సి ఉంది. 24 మంది సిబ్బందితో విధులు నిర్వహిస్తున్నారు.15 పోస్టులు ఖాళీగా ఉండడంతో సహకార సంఘాల పనితీరును, ఆడిట్ చేయడంలో, ఆ బ్యాంకులకు సకాలంలో సరైన మార్గదర్శనం చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

జిల్లాలో నాలుగు సహకార సంఘాల సర్కిల్స్....

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో జిల్లా సహకార అధికారి కార్యాలయం శాఖలో నాలుగు సర్కిల్‌గా విభజించారు. భువనగిరి, రామన్నపేట, యాదగిరిగుట్ట, మోత్కూర్ మండల కేంద్రాలను సర్కిల్ కేంద్రాలుగా పనిచేస్తున్నారు. భువనగిరి సర్కిల్ పరిధిలో భువనగిరి మండలం, పోచంపల్లి మండలం, బొమ్మలరామారం,బీబీనగర్ మండలాలు ఉన్నాయి. రామన్నపేట సర్కిల్ పరిధిలో రామన్నపేట మండలం, వలిగొండ, చౌటుప్పల్, నారాయణపురం మండలాలు ఉన్నాయి.యాదగిరిగుట్ట సర్కిల్ పరిధిలో యాదగిరిగుట్ట మండలం, తుర్కపల్లి, రాజపేట, ఆలేరు మండలాలు ఉన్నాయి. మోత్కూర్ సర్కిల్ పరిధిలో మోత్కూరు మండలంతో పాటుగా ఆత్మకూర్ (ఎం) అడ్డగూడూరు, గుండాల మండలాలు ఉన్నాయి.

ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలిలా.....

భువనగిరి సర్కిల్ పరిధిలో ఇద్దరు జూనియర్ ఇన్‌స్పెక్టర్, రామన్నపేట సర్కిల్ పార్టీలో ఒక జూనియర్ ఇన్‌స్పెక్టర్,ఒక జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా ఉంది. మోత్కూర్ సర్కిల్



Primary Agriculture Cooperative Socities Under 1964
O/o District Cooperative Office Yadadri Bhuvanagiri

Sl.No	Name of the District	Nam of the PACS
1		PACS Alair
2		PACS Bibinagar
3		PACS Bhongir
4		PACS Bommalaramaram
5		PACS Chandupatla
6		PACS Pochampally
7		PACS Juloor
8		PACS Renikunta
9		PACS Wangapally
10		PACS Thurkapally

పరిధిలో ఇద్దరు జూనియర్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తం నాలుగుసర్కిళ్లను పరిశీలిస్తే ఐదుగురు జూనియర్ ఇన్‌స్పెక్టర్, ఒక జూనియర్ అసిస్టెంట్ మొత్తం కలిపి 6 ఖాళీగా ఉన్నాయి. వీటితో పాటుగా ముగ్గురు అసిస్టెంట్ రిజిస్ట్రర్లు , ఆఫీస్ సబార్డినేట్ 5 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాగా ఆఫీసులో 8 మంది సఫార్డినేట్స్ పనిచేయాల్సి ఉండగా, ముగ్గురు మాత్రమే ఉన్నారు. అందులో ఒకరు డిప్యూటేషన్‌పై కమిషనర్ ఆఫీస్‌లో పనిచేస్తున్నారు. కాగా ఆఫీసు సబార్డినేట్స్ (అటెండర్) పోస్టులు కలెక్టర్ పరిధిలో నియామకం జరుగుతాయి.మిగతా పోస్టులు రాష్ట్ర సహకార కమిషనర్ పరిధిలో భర్తీ చేయాల్సి ఉంటుంది.జిల్లా సహకారసంఘాల శాఖలో సరైన సిబ్బంది లేకపోవడం వలన రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డులు పొందిన ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీస్ చాలావరకు అవినీతి మరకలతో సొసైటీ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో రైతులకు రావాల్సిన రుణమాఫీ సకాలంలో అందడం లేదనే బహిరంగ విమర్శలు ఉన్నాయి. రైతులకు సకాలంలో అందాల్సిన రుణమాఫీ డబ్బులు అందకపోవడంతో ప్రభుత్వానికి చెడుపేరు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీస్‌లో చేపట్టే పనులకు సరైన ఎంబీ రికార్డులు లేకపోవడం, ఆడిట్ చేయాల్సిన అధికారులు ఆడిట్‌ను సక్రమంగా నిర్వహించకపోవడంతో సొసైటీల కార్యకలాపాలు నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

జిల్లాలో ఆడిట్ అయినా సంఘాల వివరాలు ఇలా....

జిల్లాలో 21 ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ ఉన్నాయి. వీటితో పాటుగా గొర్రెలమేకల పెంపొందారుల సంఘాలు 295 ఉన్నాయి. ఇందులో 135 సంఘాలు ఆడిట్ అయ్యాయి. మత్స్య పారిశ్రామిక సంఘాలు 179 కి గాను సంఘాలను 93 సంఘాలు మాత్రమే ఆడిట్ అయ్యాయి.పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో ఆడిట్ చేయడం, సంఘాల నిర్వహణపై అనగా పనితీరును పరిశీలించడంలో కొంత ఇబ్బందులు ఎదురవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



సహకార సంఘాల బలోపేతానికి కృషి
జిల్లా సహకార అధికారి ఎస్. శ్రీధర్

యాదాద్రిభువనగిరి జిల్లాలో సహకారసంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నాం. సహకారసంఘాలను బలోపేతం చేయడంతో పాటు రైతులను ఆర్థికంగా బలో పేతమయ్యే ందుకు కృషి చేస్తున్నాం. ఖాళీల వివరాలను ఉన్నతస్థాయి అధికారులకు నివేదిస్తాం.

రేవంత్ పాలన లో నిర్లక్ష్యం, నిర్బంధాలు, నిరసలే

- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఇరిగేషన్ పై అవగాహన,అనుభవం లేదు
- డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రం రేవంత్ పాలనలో నిర్లక్ష్యం, నిర్బంధాలు, నిరసలే జరుగు తున్నాయని, ఆలేర్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఇరిగేషన్ పై అవగాహన,అనుభవం లేదని డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ ఏడాది పాలన పై విలేకర్లతో మాట్లాడుతూ రేవంత్ శిష్యుడు బీర్ల ఐలయ్య బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలు చేస్తున్నారన్నారు. ఎస్. ఆర్.ఐలు నడుపుతున్న గోశాలపై దాడి జరిగితే పోలీసుకు కేసులు పెట్టడం లేదన్నారు. 500కోట్ల అభివృద్ధి పనుల పై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. అబద్దాలతో బీర్ల ఐలయ్య కాలం గడుపుతున్నాడన్నారు. ఎమ్మెల్యే పదవీ శాశ్వతం కాదని, ఇరిగేషన్‌పై మాతో చర్చకు వస్తావా అని ప్రశ్నించారు. కాళేశ్వరానికి ఎన్ని ఓటిలు, కాల్వలు, ప్యాకేజీలు ఉన్నాయో ఎమ్మెల్యేకు తెలుసా అని మండిపడ్డారు.మా పాలనలో ఆలేరు ఎంత అభివృద్ధి జరిగిందో శ్వేతపత్రం విడుదల చేస్తాం.. మీ ఏడాది పాలనపై అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ యాదగిరిగుట్టకు సంపద సృష్టిస్తే.. కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారన్నారు.



దేవస్థానం ఈవో కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తు, కాంగ్రెస్ నేతలకు సంపదను దోచిపెడుతున్నారన్నారు. దద్దమ్మ ఈవో కాంగ్రెస్ ప్లెక్సీలు కడితే యాక్షన్ తీసుకోవడం లేదని, దేవాలయ, ధర్మదాయ చట్టానికి వ్యతిరేకంగా ఈవో పని చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెండు సార్లు యాదగిరిగుట్టకు వచ్చాడు కానీ ఒక్క రూపాయి కేటాయించలేదన్నారు. అదే కురుమూర్తి ఆలయానికి, వేములవాడ ఆలయాలకు వందల కోట్లు కేటాయిస్తే.. యాదాద్రి ఆలయానికి ఎందుకు కేటా యించలేదని ప్రశ్నించారు. రూ.350కోట్ల అభివృద్ధి చేయలేదు కానీ.. రూ.350కోట్లు సంపాధించాడని ప్రజలు అను కుంటున్నారన్నారు. సాల్వో కంపనీ ఎంత డిలింగో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలనాయకులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కాదు.. ప్రజావ్యతిరేక పాలన



- మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రములో కాంగ్రెస్ ఏడాది పాలనలో అన్ని రంగాలలో విధ్వంసం జరిగిందని, ఏడాది పాలన ప్రజాపాలన కాదని ప్రజా వ్యతిరేక పాలన అని రాజ్యసభ మాజీ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. శనివారం నల్గొండ జిల్లా లో సిఎం రేవంత్ రెడ్డి పలు పథకాలను ప్రారంభించారని, కాని ఎక్కడా కెసిఆర్ పేరు చెప్పలేదన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా వున్న సమయంలో మాజి మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుకు 627 కోట్ల రూపాయల వ్యయంతో అంచనాలు వేసి 420 కోట్లు ఖర్చు చేసి ట్రయల్ రన్ కూడ నిర్వహించారని తెలిపారు. గతంలో కెసిఆర్ పాలనలో పూర్తి అయిన ప్రాజెక్టు ను ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. కెసిఆర్ మానస పుత్రిక యాదాద్రి పవర్ ప్లాంటుకు కెసిఆర్ ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని, గతంలోనే 800 మెగా వాట్ల విద్యుత్తు ఉత్పత్తి జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజి గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మాజి జెడ్పిటిసి జీడి భిక్షం, మాజి ఎంపిపి నెమ్మది భిక్షం, నాయకులు ఆకుల లవకుశ, తూడి నరసింహ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదరణను ఓర్వలేని బీఆర్ఎస్ శ్రేణులు

- మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి కొంత మంది బీఆర్ఎస్ శ్రేణులు ఓర్వ లేకపోతున్నారని మర్రిగూడ టౌన్ మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది కాలంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరణను చూరగొంటుందని దీనిని కొంతమంది నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో సబ్బండ వర్గాలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు.సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారగోని వెంకటయ్య, ఎలిమినేటి సత్తిరెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, మేతరి శంకర్, మారగోని మల్లేష్, కావలి శేఖర్,పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

గొర్లు, మేకలకు పీపీఆర్ టీకాలు



నవతెలంగాణ-పెద్దవూర

గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాధి రాకుండా ముందస్తుగా ఈనెల 30వ తేదీ వరకు ఉచితంగా టీకాలు వేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి నులక నాగార్జున్ రెడ్డి తెలిపారు.సోమవారం ఉమ్మడి పర్వేదుల పంచాయతీ లో 300 గొర్లు, మేకలకు వ్యాధి నిరోధక టీకాలు గోపాల మిత్రల సహకారంతో వేసి మాట్లాడారు. మండలం లో దాదాపు 25,000 గొర్లు, మేకలు ఉన్నాయని వాటికీ ఈ నెల 30 వతేది వరకు టీకాలు వేస్తున్నామన్నారు.గొర్రెలు, మేకలకు టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జ్వరం, నోటిలో పుండ్లు, నిమోనియా, అబార్షన్, రక్త విరేచనాలు లాంటి లక్షణాలు కనిపిస్తే పీపీఆర్ వ్యాధిగా గుర్తించాలన్నారు. తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రలు కల్లూరి మధుసూధన్ రెడ్డి,యాదవ సంఘం అధ్యక్షులు ఏద్దేశి రామలింగయ్య, గ్రామస్తులు శశి పాల్ రెడ్డి, దండ రంగారెడ్డి, ఏశాల శ్రీనివాస్, నీలఖంఠం శ్రీ రాములు, దేవసాని మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అన్నదానం

నవతెలంగాణ-పెద్దవూర

సాగర్ నియోజకవర్గంలోని అనుముల మండలానికి చెందిన చింతకాయల గురవయ్య , పెద్దవూర మండలం సుద్దబావి తండాకు చెందిన కొట్టాలరమావత్ బిచ్చాలి, కుంకుడుచెట్టు తండాకు చెందిన రమావత్ పద్మ మృతిచెందారు. సోమవవారం మృతుల కుటుంబాలకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధుకార్యక్రమంలో భాగంగా ఒక్కోక్క కుటుంబానికి 100 భోజనాలు చొప్పున పంపించారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరారు..ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-చిట్యాల



ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి, వారి పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు.చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం ఆశా వర్కర్లతో కలిసి మెడికల్ ఆఫీసర్ ఈసం వెంకటేశ్వర్లు, సత్య ,నరేష్‌లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల నుండి ఆశా వర్కర్లకు పల్స్ పోలియో, ఎల్ సీడీసీ సర్వే వంటి బిల్లుల బకాయిలు ఇవ్వకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పాత బిల్లులు ఇవ్వకుండా లెప్రసీ సర్వే చేయాలని ఆశా వర్కర్ల పై ప్రభుత్వం ఒత్తిడి చేయడం సరికాదన్నారు. రూ.18వేలు ఫిక్స్ డ్ వేతనం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటియు) చిట్యాల మండల నాయకులు జయమ్మపోశబోయిన సైదమ్మపుష్పలత, భాగ్యమ్మ, లక్ష్మి, రేణుక,నీరజ,జయ,పద్మ లత తదితరులు పాల్గొన్నారు.

చేనేత పద్మ సమైక్య జిల్లా అధ్యక్షునిగా రమేశ్

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన రాపోలు రమేష్ ను చేనేత పద్మ సమైక్య జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొండ రామ్మోహన్ నేత, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరందాసు వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాపోలు రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కొండ రామ్మోహన్‌నేత, తిరందాసు వేణుగోపాల్ నేత, తిరందాసు విష్ణు, రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

గొల్ల కురుమలకిచ్చిన హామీని అమలు చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య

నవతెలంగాణ-తిరుమలగిరి



గొర్రెల కోసం రెండు లక్షల రూపాయలతో నగదు బదిలీ చేస్తామని చెప్పి గొల్ల కురుమల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం గడిచినా.. రెండో విడత పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదని, తక్షణమే రూ.2 లక్షల నగదు బదిలీ ద్వారా లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లలోకి బదిలీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కడెం లింగయ్య, వీరబోయిన రవిలు డిమాండ్ చేశారు. సోమవారం జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసి మాట్లాడారు. రెండో విడత పంపిణీ చేస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వం మొదటి విడతలో లక్షల కోట్ల రూపాయలు అవినీతి జరిగేలా గొర్ల పంపిణీ చేసిందని. ఎలాంటి అవినీతికి తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల వ్యక్తిగత అకౌంట్లలోకి 2 లక్షల రూపాయల నగదును బదిలీ చేయాలన్నారు. లేనియెడల జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డిసెంబర్ 12న రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ధర్నాలు గొర్ల కాపర్లు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వజ్జే వినయ్ యాదవ్ , కంచ గట్ల శ్రీను, బట్టు కొమురెల్లి మల్లయ్య కడారి లింగయ్య, రమేష్ ,గుండాల లింగయ్య, వెంకన్న పాల్గొన్నారు.

రహదారుల మరమ్మతులు చేపట్టాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



ఇటీవల కురిసిన వర్షాల కారణంగా హుజూర్‌నగర్ బైపాస్ రోడ్డు నుండి లక్కవరం టు శ్రీనివాసపురం వరకు రోడ్లు పక్కన మట్టి కొట్టకపోయి ప్రమాదకరంగా మారాయి. రహదారిపై గుంటలు ఏర్పడడంతో ప్రమాదాల భారీన పడి ప్రాణాలు పొగొట్టుకుంటున్నారని అధికారులు గుంటలు పూడ్చాలంటూ హుజూర్‌నగర్ సోమవారం మండల పరిధిలోని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ బైపాస్ నుండి లక్కవరం శ్రీనివాసపురం వరకు సుమారు పది కిలోమీటర్ల దూరంలో రోడ్లపై ఏర్పడిన గుంటలను పట్టించుకోకపోవడం కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. రహదారి గుంటల పట్ల అధికారులు, పాలకులు నిర్లక్ష్యం తగదన్నారు. ఈ రహదారి పై రైతులు ధాన్యం బస్తాలు ట్రాక్టర్లపై తీసుకెళ్తున్న సమయంలో గుంటలలో బస్తాలు పడి రైతులు ఇబ్బంది పడుతున్నారని ఈ రహదారిపై ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోతున్నారని మరికొందరు అంగవైకల్యం చెందుతున్నారని వాపోయారు. వెంటనే గుంటలు పూడ్చి రోడ్డు మరమ్మత్తులు చేపట్టి ప్రమాదకరంగా ఉన్న కంపచెట్లను తొలగించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు పట్టించుకోనట్లు అయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని లక్కవరంలో గుంటలను పరిశీలించి వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, మండల కమిటీ సభ్యురాలు తంగళ్ళ వెంకటచంద్ర, నూకల లక్ష్మీనరసమ్మ, సైదమ్మ, బొమ్మగాని సైదులు, తంగెళ్ళ గోపరాజు, కట్ల కృష్ణరావు, పారుపల్లి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నాన్ టీచింగ్ వర్కర్స్‌కి కనీస వేతనాలను రూ.26 వేలకు పెంచాలని తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీపీ వర్కర్స్ అసోసియేషన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర అధ్యక్షులు గంట నాగయ్య అన్నారు. ఆత్మకూరుఎస్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాల గేట్ ముందు నాన్ టీచింగ్ వర్కర్స్ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంట నాగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అవుతున్న నేటి వరకు కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో పనిచేస్తున్న శ్రామిక మహిళల వేతనాల పెంపుదల గురించి ఆలోచన చేయడం లేదన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంతో ఈ విద్యాలయాల్లో మహిళలు వెట్టిచాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ అందరినీ రెగ్యులరైజేషన్ చేసి వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గడ్డం, రేణుక, వెంకటమ్మ, గీత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన ఎస్ఎల్ఎన్ఎస్ విద్యార్థులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మహాత్మా గాంధీ విశ్వవి ద్యాల యంలో ఆదివారం జరిగిన ఇంటర్ కాలేజీవాలీబాల్ సెలక్షన్స్‌లో స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి కళాశాల విద్యార్థులు సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. కేరళ రాష్ట్రంలో జరుగు సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు కళాశాలకు చెందిన ఎం సాయి తేజ, టి. మహేష్, మచ్చగిరి విద్యార్థులు ఎంపికయ్యారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.ఎస్ వంశతిలక్ తమ చరవాణి సందేశంతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంజి రమేశ్ శిక్షణ అందించిన వ్యాయామ అధ్యాపకుడు బి పాండురంగంకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను కే.కిష్టయ్య, పి.బాల్‌రెడ్డి, స్నేహలత, సుధ, డాక్టర్ బి.జగన్నాథ్, శివ ప్రసాద్, సిద్ధిరాములు, సత్య నారాయణ, బాలరాజు, శశికిరణ్, యాదగిరి, పవన్ కుమార్, శివ నాగేందర్ ప్రశంసించారు.

అక్రమంగా నమోదైన ఓటర్లను తొలగించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల జాబితాలో అక్రమంగా నమోదైన ఓటర్లను తొలగించాలని కోరుతూ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటికు టీఎస్ యూటీఎఫ్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి నాగమణి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జయరాజు ప్రధాన కార్యదర్శి సాజిద్ అలీ ఉపాధ్యక్షురాలు రజియా లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభమై మొదటి దశ పూర్తయిందని ముసా యిదా జాబితా విడుదల చేయ బడింది అన్నారు. ము సాయిదా జాబితాలో ప్రైవేట్ పాఠ శాలలు జూనియర్ డిగ్రీ కళాశాలలు సాంకేతిక విద్యాసంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అధ్యా పకులు ఓటర్లుగా నమోదు కోసం దరఖాస్తు చేసి ఉన్నారన్నారు. దరఖాస్తులను నిబంధనలకు విరుద్ధంగా అను మతించి ఓటర్ ఎన్రోల్ చేసినట్లు మా దృష్టికి వచ్చిందని ఓటర్ల దరఖాస్తులను పున: పరిశీలించి, అర్హత లేని దరఖాస్తులు తిరస్కరించి వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని కోరారు.

14 నుంచి మానవ హక్కుల వేదిక రాష్ట్ర మహాసభలు

- తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 14, 15వ తేదీల్లో అనంతపురంలో నిర్వహించనున్న ఉభయ తెలుగు రాష్ట్రాల మానవ హక్కుల వేదిక 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అక్కేనపల్లి వీరాస్వామిలు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో మహాసభల కరపత్రాన్ని వారు విడుదల చేసి మాట్లాడారు. ఈ మహా సభల్లో వక్తలు ప్రధానంగా కుల గణన ఎందుకు అవసరం, బస్తర్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలు, ఎన్.ఈ.పి 2020 కాషాయీకరణ, కార్పొరేటీకరణ అంశాలపై సామాజిక విశ్లేషకులు ఎస్ఎస్ సాహు, మాజీ రాష్ట్రపతి కె.ఆర్ నారాయణ ఓఎస్టి, స్వతంత్ర విలేఖరి మాలిని సుబ్రహ్మణ్యం, చరిత్ర విశ్రాంత అధ్యాపకులు కొప్పర్తి వెంకట రమణమూర్తి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు చింతామల్ల గురువయ్య, బిఎంఎస్ రాష్ట్రఉపాధ్యక్షులు మాంద్ర మల్లయ్య యాదవ్, న్యాయవాదులు దరావత్ వీరేష్, బి.గోపి, కె.చంద్రకాంత్, బి.వేణు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-మోటకొండూరు



శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని, ప్రజలకు సేవ చేయడానికి పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆర్ఏఎఫ్ఎడిసిపి వినోద్ గోపి అన్నారు. ఆయన సోమవారం డీసీపీ రాజేష్ చంద్ర, ఏసీపీరమేష్, సీఐ కొండల్ రావుల ఆదేశాలతో మోటకొండూరు మండలకేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి గ్రామ పంచాయతీ వరకు సీఆర్‌పీఎఫ్, రాపిడ్ యాక్షన్‌ఫోర్స్‌తో కవాతు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి గొడవలు జరిగిన తమకు 100 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని,మత పరమైన గొడవలు జరుగకుండా ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కళాజాత బృందం ఈ నెల 4నుండి 10వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించి ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ ఇన్‌స్పెక్టర్లు పీఎస్.పూజారి, బి.రాజు, సబ్ ఇన్‌స్పెక్టర్లు నరసింహులు, చందు, మోటకొండూర్ ఎస్ఐ పాండు, ఏఎస్సై లింగంగౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బొజ్జ కోటమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మహిళా విభాగం మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ కోటమ్మ భర్త బొజ్జ శ్రవణ్ కుమార్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. బీఆర్ఎస్ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు కలిసి సమకూర్చిన రూ.1.10 లక్షలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీలదయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు గొరిగే నరసింహ, ఎండి అమేర్, నాయకులు ఎస్కె.చాంద్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం సతీష్, నాయకులు ఆవుల నరేందర్, జాడసంతోష్, మిర్యాల మల్లేశం, లవణం రాము, బొడ్డు అల్లయ్య, ఆవుల శ్రీధర్, ఎండి అజాజ్, వల్లే లింగారెడ్డి, చిప్పలపల్లి రవి, బాసానిరాజు, ఎండి మోసాబ్, వల్లే శేఖర్‌రెడ్డి, ఎండి హాజర్, కోక్కు సాయి తరుణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | డిసెంబర్ 10, 2024 | www.navatelangana.com

పాఠశాల లకు సైన్స్ పరికరాలు అందజేత

నవతెలంగాణ- చిట్యాల



దివిస్ లాబరేటరీ ఆధ్వర్యంలో సోమవారం సుమారు రూ.17 లక్షలా 76 వేలా 670 విలువగల సైన్స్ లాబరేటరీ పరికరాలను మండలంలోని 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు మండల విద్యాధికారి సైదా నాయక్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సైదానాయక్ మాట్లాడుతూ దివిస్ వారు అందించిన పరికరాల ను ఉపయోగించుకొని విద్యార్థులు సైన్స్ ప్రాక్టికల్ పరిజ్ఞాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దివిస్ ప్రతినిధులు సాయి కృష్ణ ,గోపి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ,ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తా

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సీపీఎస్ రద్దుతో పాటు ఉపాధ్యాయుల, లెక్చరర్ల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పెద్దల సభలో తన వాణిని వినిపిస్తానని టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఎమ్మెల్సీ అభ్యర్థి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ కొలిపాక వెంకటస్వామి తెలిపారు. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా ఆయన సోమవారం సీపీఎస్ జిల్లా నేతలతో ప్రత్యేకంగా సమావేశమై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం-వరంగల్-నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయులు, లెక్చరర్లు తన గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు ఏకుల యాకోబు సిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల. విజయ్, జిల్లా కోశాధికారి కానుగుల. నందకుమార్, రాష్ట్ర అధికారులు సురేందర్ సింగ్ ఠాగూర్, కొండకింది శ్రీనివాస్ రెడ్డి, పంకజ్ రెడ్డి, రాష్ట్ర అధికారులు జీవన్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.●

నెలాఖరులోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై సోమవారం ఆమె సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించినట్టు తెలిపారు. నల్గొండ జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో 3 లక్షల ,60 వేల, 205 దరఖాస్తులు, పట్టణ ప్రాంతంలో 71626, మొత్తం 4,31,831 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శిలు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించాలని చెప్పారు. జిల్లాలోని 844 గ్రామపంచాయతీలు, 182 వార్డు పరిధిలలో పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని నెలాఖరులోపు పూర్తిచేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సి ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఈ డి ఎం దుర్గా రావ్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, సర్వేయర్లు హాజరయ్యారు.

మాజీ సర్పంచుల అరెస్టు

నవతెలంగాణ-మోతె

గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ బిల్లులు రాక అసెంబ్లీకి వెళ్తున్న మాజీ సర్పంచులను సోమవారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పులు చేసి గ్రామ అవసరాలకు పెట్టుబడి పెట్టామన్నారు. కాలం గడిచినా బిల్లులు రాక పెండింగ్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తుదకు భార్య మెడలో ఉన్న పుస్తెలతాడు అమ్మి గ్రామానికి పెట్టామన్నారు. ఈ అరెస్ట్ అయినవారిలో మాజీ సర్పంచులు పొనుగోటి నరసింహా రావు, గుండాల గంగులు శంకర్ నాయక్ గాంధీ ఏపూరి సోమన్న, నూకల శ్రీనివాస్ రెడ్డి ఎస్ కోటేష్ భూక్య బుజ్జి మల్సూరు బానోతు ఝాన్సీ బాబు నాయక్ బానోతు ఉమా వెంకన్న ఉన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల డిమాండ్స్ పరిష్కరించాలి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పాండురంగ చారి

నవతెలంగాణ-కోదాడరూరల్



ఎస్ఎస్ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పాండురంగ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఎంఆర్సి ముందు ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగులు చేస్తున్న రిలేనిరాహార దీక్షలకు టీఎస్ యుటిఎఫ్ కోదాడ డివిజన్ తరపున సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనము కలిపిస్తూ, టైంస్కేలు వాళ్ళకి అందివ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్షులు పి మైసయ్య , పలువురు నాయకులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లోని సన్నిధానంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ రజనీ దంపతులు అన్నదాతలుగా వ్యవహరించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సురేంద్రవర్మకు సన్మానం

నవతెలంగాణ-కోదాడటౌన్

చిలుకూరు మండలం ఆచార్యుల గూడెం గ్రామానికి చెందిన అందె శ్రీనివాస్ సావిత్రమ్మ దంపతుల చిన్న కుమారుడు సురేంద్రవర్మ ఇటీవల కాలంలో కోర్టులో ఉద్యోగం సాధించిన సందర్భంగా ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని తార హెూటల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి నాగరాజు మాట్లాడుతూ యువత పెడదోవ పట్టకుండా సన్మార్గంలో నడుచుకొని ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు సాధించి వారు చేస్తున్న వృత్తిలో నీతి నిజాయితీ నిబద్ధత పాటించి కన్న తల్లిదండ్రులకు సొంత గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు పంది తిరుపతయ్య చలిగంటి రామారావు జర్నలిస్ట్ గణేష్ దశరథ రిటైర్డ్ ఎంప్లాయ్ లింగయ్య షఫీ ఫిరోజ్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని సంగారం గ్రామానికి చెందిన కంచర్ల సత్తిరెడ్డి సోమవారం మృతి చెందారు. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం తాజా మాజీ వైస్ ఎంపీపీయడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, శీలం సైదిరెడ్డి, పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి కాదు.. సోనియా గాంధి బొమ్మ

మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు

నవతెలంగాణ-తుంగతుర్తి



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన విగ్రహం తెలంగాణ తల్లిది కాదని, సోనియా బొమ్మ, కాంగ్రెస్ బొమ్మ అని తుంగతుర్తి మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన విగ్రహం తెలంగాణ పాలిట బస్మాసుర హస్తము కాబోతుందని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ అధికారిక చిహ్నంను నాలుగున్నర కోట్ల ప్రజలు కలలుగన్న, బంగారు తెలంగాణ,పచ్చని తెలంగాణ నూటికి నూరుపాళ్ళు ప్రతిబింబించేలా రూపొందించడం జరిగిందన్నారు. పార్టీలు మారే చరిత్ర గల రేవంత్ రెడ్డి,నేడు ఆ పదవిని కాపాడుకోవడానికి తెలంగాణ తల్లిని మార్చడం జరిగిందని అన్నారు.నాడు సోనియాగాంధీని బలిదేవత అని తిట్టిన రేవంత్ రెడ్డి నేడు ఆమె ప్రసన్నం కోసం సోనియా రూపంలో తెలంగాణ తల్లి విగ్రహం మార్పు చేయడం జరిగిందని పేర్కొన్నారు.పదవిని కాపాడుకోవడం కోసం రాహుల్ గాంధీ ప్రసన్నం కోసం రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు.ప్రభుత్వాలు మారినప్పుడల్లా విగ్రహం రూపాలను మార్చడం సరికాదని పలువు రాజకీయ నేతలు,మేధావులు కోరుతున్నారని తెలిపారు. వెనుకబడిన తరగతుల నుంచి వచ్చిన కాకతీయ రాజులు ఓరుగల్లు కేంద్రంగా తెలుగు రాష్ట్రాలను అద్భుతంగా పాలించారని,చార్మినార్ అంటే హైదరాబాద్,హైదరాబాద్ అంటే చార్మినార్ అని అలాంటి చిహ్నాన్ని మారుస్తాననడం సరికాదని అన్నారు.ఇంతటి విశేషం ఉన్న కాకతీయ తోరణం, చార్మినార్ కు మించిన ప్రత్యామ్నాయం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలే తిరుగుబాటు చేస్తారని కెసిఆర్ నే మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా, ప్రజల దృష్టి మరల్చడానికే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిందని, ఇప్పటికైనా ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

నాయకులకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

యువజన కాంగ్రెస్ చౌటుప్పల్ మండల నూతన అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణపరిధిలోని లక్కారంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన నాయకులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు పబ్బురాజుగౌడ్, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, పెద్దగోని రమేశ్‌గౌడ్, రామకృష్ణయాదవ్, బుర్ర శివకుమార్, బండి రాజు, పబ్బు శేఖర్, ఎమ్‌డి.గౌస్‌ఖాన్, దొడ్డిశివశంకర్, చింతల రాజు, రాంరెడ్డి పాల్గొన్నారు.



సర్పంచుల బకాయి బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-రాజపేట

సర్పంచుల బకాయి బిల్లులు చెల్లించాలని నర్సాపురం తాజా మాజీ సర్పంచ్ నాగిర్తి గోపి డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర సర్పంచుల తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల గురించి చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా పోలీసులు సర్పంచులను ఎక్కడికక్కడ అరెస్టు చేశారు.అరెస్టయిన వారిలో నర్సాపూర్ మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు ధర్మేందర్‌సింగ్, చెరుకు విజయ కనకయ్య లను ఉన్నారు.వారికి సంఘీభావం తెలుపుతూ జిల్లా ప్రజాప్రతినిధుల అధ్యక్షుడు బొంగోని ఉప్పలయ్యగౌడ్ నర్సాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సర్పంచులను అరెస్ట్ చేయడాన్ని ఖండించారు.

బాణాల రాంరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న అదనపు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాణాల రాంరెడ్డిని చౌటుప్పల్ ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి సోమవారం ఘనంగా సన్మానించారు.బాణాల రాంరెడ్డి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(TGRSA) అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా తహసీల్దార్ శివకోటి హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.బాణాల రాంరెడ్డి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సందర్భాన్ని ఆర్డీవో శేఖర్ రెడ్డి గుర్తు చేశారు. రెవిన్యూ ఉద్యోగుల గురించి పాటుపడుతున్న వ్యక్తి బాణాల రాంరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ శర్మ మండలసర్వేయర్ మురళీ, ఏఎస్‌ఓ పవన్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-వలిగొండరూరల్

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ఎదుల్లగూడెం గ్రామ స్టేజి సమీపంలో సోమవారం చోటుచేసుకుంది.ఎస్సై యుగంధర్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని మాదారం గ్రామానికి చెందిన సందెల శివయ్య ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఆదివారం వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామానికి ఆటో తీసుకొని వెళ్తున్నానని చెప్పి వెళ్లిన వ్యక్తి రాత్రి వరకు ఇంటికి తిరిగి వెళ్ళలేదు. సోమవారం ఉదయం వలిగొండ మండల పరిధిలోని ఎదుళ్లగూడెం గ్రామ స్టేజీ సమీపంలో వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి వద్ద లభించిన ఆధారాల ప్రకారం సందెల శివయ్యగా గుర్తించారు. అనంతరం మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.మృతుని భార్య సందెల శారద ఇచ్చిన ఫిర్యాదు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్వాడీలో బాల,బాలికలకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి

స్థానిక అంగన్వాడీకేంద్రం-1 లో చిన్నారి బాల,బాలికలకు(విద్యార్థులకు) సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి శ్రీనివాస్ దుస్తుల(యూని ఫామ్స్)ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు జంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో,అయ్యప్ప మాల ధారణ చేసిన అయ్యప్ప స్వాము లకు , దేవాలయ కమిటీ చైర్మెన్ మొరిగాడి వెంకటేష్‌గౌడ్ ఆధ్వ ర్యంలో సోమవారం ఆలేరు పట్టణానికి చెందిన శ్రీ మల్లి కార్జున ఆగ్రో, కాటన్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్టనర్, మొరిగాడి సునీత, మల్లేశంగౌడ్ దంపతులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్, ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.



సాగర్ డ్యాం భద్రత అధికారిగా శ్రీనివాసరావు

నవతెలంగాణ-నాగర్జునసాగర్



నాగార్జునసాగర్ డ్యాం భద్రత అధికారిగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ రిజర్వు ఇన్స్పెక్టర్ గా జి.శ్రీనివాసరావు సోమవారం ఉద్యోగ బాధ్యత లు స్వీకరించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి నాగార్జున సాగర్ ప్రధాన డ్యాం భద్రత విభాగం ఆర్ఐ గా జి శ్రీనివాసరావు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ పిఎఫ్ ఆర్ఐ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నాగార్జునసాగర్ డ్యాం భద్రతా విభాగంలో ఆర్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎఫ్ఎస్ఐ రఘుబాబు, ఏఎస్ఐలు పుల్లయ్య, మహమ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం జీవన విధానానికి ప్రతిబింబం

శాసనసభలో ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ ప్రజల జీవన విధానానికి ప్రతిబింబమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం శాసనసభ సమా వేశాలలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 9 చారిత్రాత్మక దినం అని, సోనియా దయ వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, పోరాట స్ఫూర్తిని, బలిదానాలను గుర్తించి చలించి పార్టీని పణంగా పెట్టి మరీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా అని అన్నారు. సోనియా ఇచ్చిన తెలంగాణ 10 ఏళ్లలో నియంతృత్వ పాలనతో కూనరిల్లిందన్నారు. నియంత పాలనకు విసుగెత్తిన ఉద్యమ స్ఫూర్తి కలిగిన తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారన్నారు. తెలంగాణ ప్రసాదించిన సోనియా జన్మదినోత్సవం రోజున ప్రజాపాలనకు ఏడాది పూర్తవుతున్న శుభ ముహూర్తాన సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమేనన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ ప్రజల శ్రమైక జీవనానికి ప్రతిబింబం అన్నారు.తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటును హర్షిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



నవతెలంగాణ-నేరేడుచర్ల

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం నేరేడుచెర్ల మండల శాఖ చేస్తున్న రిలే నిరాహార దీక్ష సమ్మెకు హుజుర్నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత రాపోలు నవీన్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పేస్కేల్ వెంటనే ప్రభుత్వం అమలు చేయాలన్నారు. మహిళలకు ప్రసుతి సెలవులు కేటాయించాలని, న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటేనే తీర్చాలని, తక్షణమే రెగ్యులర్ చేయాలని అన్నారు. ఈ నిరసన దీక్ష లో యంఐ యస్ ప్రతాప్ సి అర్పి లు శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ , పద్మ ఎల్ డిఎ నాగేందర్, ఏఆర్ టీ ఎడ్యుకేషన్ నాగేష్, శ్రీనివాస్ వర్క్‌ఆర్ ఎడ్యుకేషన్ విజయ, కోటమ్మ , సబియా పిఈటి భాస్కర్ బిఆర్ యస్ నాయకులు పల్లెపంగ నాగరాజు, జీలకర్ర రామస్వామి, రమావత్ అశోక్ నాయక్, వాడపల్లి నగేష్, షేక్ హుస్సేన్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు శైలజ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయం లో మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని మండలంలోని గరిడేపల్లి కీత వారి గూడెం గడ్డిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వివిధ పాఠశాలల చెందిన ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్ధీకరణను చేపట్టాలని ఆమె కోరారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఎస్ఎస్ఎ ఉద్యోగులందరూ తప్పక హాజరు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల సిఆర్పిలు, సిఆర్టి లు, పిటిఐ లు, ఐఈఆర్పి లు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

నవతెలంగాణ -మాడుగులపల్లి

రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ,ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విద్య, వైద్యం,ఉపాధి,భూమి,ఇల్లు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు జిల్లా నగేశ్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో ఉన్న ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలని,ప్రజలందరికి నాణ్యమైన ఉచిత వైద్యం అంధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లయ్యకో-కన్వినర్స్ మట్టయ్య,క్రాంతి కుమార్ మండల నాయకులు శివ,వెంకటేష్, ఆదర్శ్,సందీప్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-పెద్దవూర



అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోమవారం మండల సామాజిక కార్యదర్శి తగరం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,అధికారులు, విద్యార్థులు పౌరులు పాల్గొన్నారు.



పెండింగ్ లేకుండా ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

● అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్

నవతెలంగాణ భువనగిరి కలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చిన ప్రతి సమస్యను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆదనపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్ కోరారు. సోమవారరలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 34 అర్జీలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసంబంధిత అది.,కారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు పరిశీలించి పరిష్కరించాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 22, జిల్లా గ్రామీణ అభివృద్ధి 3, జిల్లా వ్యవసాయ శాఖ 3 ఎంపాయిమెంట్ 2 మున్సిపల్, సర్వే ల్యాండ్ రికార్డ్, బీసీ వెల్ఫేర్, వైద్యశాఖ కు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభారాణి, జిల్లా గ్రామీణఅభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఆలేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన బండ పల్లి మహేశ్‌ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్రజ్ వెంకటేశ్వర రాజు, ఎజాజ్, మాజీ ఎంపీపీ గంధమల్లఅశోక్, మల్లెల శ్రీకాంత్, ముదిగొండ శ్రీకాంత్, అందే అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ జాతీయ నాయకురాలు, సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ సభ్యులు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సోనియాగాంధీ సహకారంతోనే ఏర్పాటైందన్నారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సోనియా చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, నీలం పద్మ, కే.వెంకటేశ్వరరాజు, ఎజాజు, ఎగిడి మల్లయ్య ,తూర్పాటి అబ్బులు , ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని సిద్దులగుట్టలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజపేట

ఓబీసీ సెల్ రాజపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం చల్లూరు స్వాములతో కలిసి భారత కాంగ్రెస్ జాతీయమాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు" మంత్రి పదవి ఇవ్వాలని సిద్దులగుట్టలో సిద్దేశ్వరస్వామి టెంపుల్‌లో శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేకపూజలు చేశారు.ఈ కార్యక్రమంలో శాగ నవీన్, బొంతరాజు, వంశీచందర్‌రెడ్డి, నర్సింహ, రమేశ్,భాస్కర్, కరుణాకర్,పవన్,అనిల్‌కుమార్,వెంకటేశ్, శివ,మణిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



బయో సైన్స్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోమవారం మండలస్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రథమ స్థానం పట్టణకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.భవానీ, ద్వితీయ బహుమతి స్థానిక గురుకుల బాలికల విద్యార్థి బి.హేమ సాధించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి.గురువారావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.శివకుమార్, తెలంగాణ బయో సైన్స్‌ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బానాల జయరాజ్, లింగోజిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

దండుమల్కాపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్న కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అన్నదాన పోషకులు మీసాల రవి,నెల్లికంటి హరిప్రసాద్,దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ముదిగొండ మహేష్ ఆధ్వర్యంలో 15 వ రోజు అయ్యప్పస్వాములకు,భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అంజయ్య,ఆకుల ఉప్పలయ్య ,పబ్బు శ్రీనివాస్ గౌడ్,నార్లకోండ ఐలయ్య, మీసాల గోపాల్,ఊదరి లింగస్వామి, ఎల్లంకి రమేష్ చారి,నార్లకోండ శ్రీశైలం, నెల్లికంటి సందీప్ పల్లెకాడు దర్శన్,ఆనగళ్ళ సాంజివ ,దోనూరి మల్లారెడ్డి,బుర్ర శివ,దౌడి లింగస్వామి,చింతపట్ల రాజశేఖర్,ప్రకాష్, మహేష్,సోమరాజు వేంకటష్ తదితరులు



బూత్ అధ్యక్షునిగా బెడిదే కృష్ణ

నవతెలంగాణ-రాజపేట

రాజపేటలో భారతీయ జనతా పార్టీ 98వ, బూతు సమావేశం సోమవారం నిర్వహించారు. బూత్ అధ్యక్షునిగా బెడిదె కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రెటరీగా గౌట్టే రాజు, లాభార్ది ప్రముఖ దాచేపల్లి శ్రీనివాస్‌ని మంకీ బాత్ గాండ్ల నర్సింగరావు పోలింగ్ బూత్ ఏజెంట్ అంకతి శ్రీనివాస్ సోషల్ మీడియా కన్వీనర్ బేలే నవీన్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వేముల శ్రీనివాస్ దిడ్డి నరసింహులు స్వరూప మల్లేష్ చంద్రమౌళి సత్యనారాయణ చింతం వేణు, మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, మాజీ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్‌రెడ్డి శ్యామ్ పాల్గొన్నారు.

మూడవ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుని సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి వారి కుటుంబాలలో వెలుగులునింపాలని కలెక్టరేట్ ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు మంగ పాండరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని చెప్పి ఏడాది దాటినా సడి చప్పుడు చేయకపోవడం శోచనీయమన్నారు.ప్రభుత్వం దిగిరాని పక్షంలో ఈనెల పది నుంచి సమ్మె చేసి సమగ్రశిక్ష కార్యక్రమాలను స్తంభింప చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష భియాన్ వివిధ డిపార్ట్మెంట్ల అధ్యక్ష ,కార్యదర్శులు. సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

11న ఏకసభ్య కమిషన్ నల్గొండ జిల్లాకు రాక

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ డిసెంబర్ 11 తేదీన విచారణ కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లా (నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి) పరిధిలో బహిరంగ విచారణకు నల్లగొండ జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ (నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి) జిల్లాలలోని ఎస్సీ కులాల సంఘం నాయకులు, అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయంలో డిసెంబర్ 11వ తేదీన హాజరై ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 లోపు తమ వినతిపత్రాలను అందజేయాలని కోరారు.

బయోసైన్స్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలంలోని విద్యార్థులకు సోమవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే.మహాదేవరెడ్డి, ఉపాధ్యాయురాలు ఆర్.విజయలక్ష్మి, జె.మధుమోహన్ పాల్గొన్నారు.

10 నుండి సీఎం కప్ క్రీడోత్సవాలు

రాజపేట : ప్రజా విజయోత్సవాలలో మండల స్థాయి క్రీడలలో భాగంగా ఈనెల 10వ తేదీ నుండి 12 వ తేదీ వరకు మూడు రోజులు మండలస్థాయి క్రీడలు నిర్వహించినట్టు ఎంపీడీవో, సీఎం కప్ 2024 మండల చైర్మెన్ నాగవేణి తెలిపారు. సోమవారం ఆమె ఎంఈఓ చందా రమేష్‌తో కలిసి విలేకర్లకు వివరాలు వెల్లడించారు.రాజపేటలోని గురుకుల పాఠశాల, కళాశాల మైదానంలో ఈ క్రీడలు జరుగుతాయన్నారు. మంగళవారం మొదటి రోజు పురుషుల విభాగంలో, రెండవరోజు మహిళల విభాగంలో క్రీడలు, మూడవ రోజు మహిళలకు, పురుషులకు వేర్వేరుగా అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయన్నారు.క్రీడాకారులు ఉదయం 9:00 గంటలకు గురుకుల కళాశాలలో రిపోర్టు చేయాలని కోరారు. సీఎం కప్ 2024 వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న కాపీని చూపించి ఆటలలో పాల్గొనాలని కోరారు.

కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు మృతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మాజీ మండల అధ్యక్షులు దోసర్ల సత్యనారాయణ(70) బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆదివారం రాత్రి మృతి చెందారు.అదేవిధంగా మండలంలోని కంకణాలగూడెం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు సిర్పంగి పాండు మూర్ఛ వ్యాధితో చనిపోయారు.వీరి మృతదేహాలను సోమవారం సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి,జిల్లా నాయకులు కొంగరి మారయ్య సందర్శించారు.అనారోగ్యంతో మృతిచెందిన కార్మిక నాయకుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.దోసర్ల సత్యనారాయణ, సిరిపంగి పాండు అకాల మృతి కార్మిక ఉద్యమానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికసంఘం నాయకులు ఎదటిదశరథ, నెల్లికంటిజంగయ్య, దోసర్లఆంజనేయులు,కడ్తాల శంకరయ్య,ఎడ్ల వెంకటేశం,రాచకొండ నర్సింహ పాల్గొన్నారు.

యాసంగి పంటపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం బొందుగుల గ్రామంలో యాసంగి పంటపై రైతులకు సోమవారం మండల వ్యవసాయ అధికారి పద్మ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ విత్తనాలను ఎంపిక చేసుకునే సమయంలో మంచి విత్తనాలు ఎంపిక చేసుకోవాలన్నారు.ప్రభుత్వం గుర్తింపు పొందిన డీలర్ దగ్గర కొనుగోలు చేయాలని తెలిపారు.వరి కోయలను తగలబెట్టొద్దని తగిన చెరువులను వేసి వర్మి కంపోస్ట్‌గా మార్చుకోవాలని తెలిపారు.సమావేశం ఏర్పాటు చేసి పంటలపై అవగాహన కల్పించి అనుమానాలను నివృత్తి చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

డిసెంబర్ 9 అంటేనే తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల మంది ఆకాంక్ష నెరవేర్చిన రోజని ఆరోజు కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలని టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీవాణి తెలిపారు. సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని భువనగిరి గంజి చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు.మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఘనంగా సన్మానించారు. పదేండ్లలో చేయని అభివృద్ధి ఒక సంవత్సరంలో చేసి చూపెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కి,మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు సోమయ్య,టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి, మహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ (తాహెర్), మాజీ మండల అధ్యక్షులు ఏనుగు ధర్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగా కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ నాజిమా సలావుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త బాల్ రాజ్, సేవాదళ్ నాయకులు పిట్టల బాలరాజ్, పాల్గొన్నారు.



భువనగిరిలో..

రామన్నపేట : ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సోమవారం సుభాష్ సెంటర్ లో కేకు కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, నకిరేకల్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు మోటే రమేష్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అబ్రహం కుమార్, నాయకులు మహమ్మద్ అక్రం, మహమ్మద్ నాసర్, గురుజాల అంజిరెడ్డి, కోట సుధాకర్, ఆముద లక్ష్మణ్, గురుకు శివ, అనంత కుమార్, బొడ్డు శంకరయ్య, బొడ్డు సురేందర్, రాపోలు రాజశేఖర్, మొహమ్మద్ అజార్, కేశవ్ దాస్ ఉదయ్, చింతల కృష్ణ, మోటే మహేష్, మొహమ్మద్ కరీం, మిర్జా ఇనాయాతుల్లా బేగ్, గాదె కృష్ణ, శివ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కక్ కట్ చేసి స్థానిక ప్రజలను పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనలా చేతన్య మహేందర్ రెడ్డి, డైరెక్టర్ పట్టు నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్,సీనియర్ నాయకులు ఎలుగాలా రాజయ్య,సుంకరి శెట్టయ్య,ఎలుగాలా వెంకటేష్,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ డోంకేనా వెంకటేష్,జిల్లా ఓబీసీ కార్యదర్శి పవన్ రాజ్,మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్,మాజీ సర్పంచ్ సోమల వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు సుదర్శన్,సేవాదళ్ అధ్యక్షులు పాముల రాజు,నిఖిల్ గౌడ్,ఆలేరు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్,తుర్కపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ వల్లపు రమేష్,మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్,ఉప సర్పంచ్ సముద్రాల వెంకటేష్ పాల్గొన్నారు.



తుర్కపల్లిలో...



చౌటుప్పల్‌లో..



రాజపేటలో...

రాజపేట: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పేషంట్లకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బుడిగ పెంటయ్యగౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ విఠల్‌నాయక్, సిల్వేరు బాలరాజు గౌడ్ నెమిల కేదారిగౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీనాయక్‌చౌహన్, మండల నాయకులు పాండవుల బసవరాజుగౌడ్, చిమ్మి సత్యనారాయణ, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, రేగు సిద్ధులు, వైరాగ్యం చంద్రశేఖర్, నాగపురి భాస్కర్, గౌర భక్కయ్య, మహిళా మండల అధ్యక్షురాలు నాగారం రేణుక, విజయలక్ష్మి బాయి, ఉమా, విజయలక్ష్మి, జెల్ల బిక్షపతి, రంగ పాండు, రాంరెడ్డి, సిద్ధులు,నమిల గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, సుధాకర్, తిరుపతి, రంగనరేష్, పొట్ట బత్తిని వెంకటేశం, రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్ భాస్కర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణకేంద్రంలో కాంగ్రెస్‌అధినేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్‌చైర్మెన్‌చెన్నగోని అంజయ్య గౌడ్, జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, నాయకులు పాశం సంజయ్‌బాబు, గుండు మల్లయ్యగౌడ్, మొగుదాల రమేశ్‌గౌడ్, బొడిగె బాలకృష్ణ, బొబ్బిళ్ల మురళి, బండమీది మల్లేశం, బక్క శ్రీనాథ్, ఎం.శేఖర్‌గౌడ్, ఎమ్‌డి.కరీమ్, బొంగు జంగయ్య, కొలను శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మోటకొండూరులో...

మోటకొండూరు: సోనియాగాంధీ 78వ జన్మదినాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూమండ్ల మహేష్ ఆధ్వర్యంలో మోటకొండూర్ మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రఘునాదరాజ్,మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్,ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్,వార్డు సభ్యులు కాంభోజు నాగరాజు, సీనియర్ నాయకులు వంగపల్లి స్వామి,బాల్ద రాజు, రేగు అశోక్,గజరాజు సురేష్, భూమండ్ల బంగారి,భూమండ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా పట్టణంలోని 28 34 35 వార్డులలో మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి మాట్లాడారు. ప్రజా విజయోత్సవంలో భాగంగా భువనగిరి పట్టణంలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహమాన్,జహంగీర్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్, అధికారులు, నోడల్ అధికారులు, సూపర్వైజర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.అభివృద్ధి పనులకు శంకుస్థాపన మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో ఒకటి 15 వార్డులో సుమారు రూ.12 లక్షలతో సీసీ డ్రైన్ రామ్ వాటర్ డ్రీం పై స్లాబ్ నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామానుజులరెడ్డి, వార్డు సభ్యులు కుశంగల్ల ఎల్లమ్మ రాజు, నాజియా, నాయకులు ప్రజలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సోనియాతో ప్రత్యేక తెలంగాణ కల సాకారం

జిల్లాలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడటౌన్

అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ధీరవనిత సోనియా గాంధీ అని పీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ వంగవీటి రామారావు అన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం పోరాడిన అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగును నాడు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని అనంతరం మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని మాయమాటలతో గద్దెనెక్కిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని పదేళ్లలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశ చెందారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీఎన్నికల్లో వచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి సంక్షేమం, అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కే ఎల్ ఎన్ ప్రసాద్, పాలూరు సత్యనారాయణ, కౌన్సిలర్లు షాబుద్దీన్, కోటిరెడ్డి, సుశీల రాజు మదర్, చందర్ రావు, నిరంజన్ రెడ్డి,కాజా మొయినుద్దీన్, నాగమల్లేశ్వరి, గరినే శ్రీధర్,డేగ శ్రీధర్,మహమ్మద్ అజీమ్, బాగ్దాద్, పంది తిరపయ్య,బాగ్దాద్, పిడతల శ్రీను, శ్రీను, జనార్దన్,బాబా, నజీర్,ముస్తఫా, బసవయ్య, పాండు, సంజీవ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి: పార్టీ కోసం పదవులను తృణప్రాయంగా త్యజించిన త్యాగమూర్తి సోనియా గాంధీ అని మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సెంటిమెంట్ గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్నమండల మహిళా అధ్యక్షురాలు పులి సత్తెమ్మ, వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య పార్టీ సీనియర్ నాయకులు మిట్టగడుపుల అనోక్, పెద్దబోయిన అజయ్,నల్లు రామచంద్రారెడ్డి,తప్పెట్ల శంకర్, నాగరాజు, జనార్ధన్, నవీన్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సోనియాగాంధి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియాగాంధీ మధ్య తెలపటమే కాకుండా ముఖ్య పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల అమర్నాథరెడ్డి పార్టీ పట్టణ కార్యదర్శితన్నీరు మల్లికార్జునరావు దొంతగాని శ్రీనివాస్ అరుణ్ కుమార్ దేశ్ముఖ్ బెల్లంకొండ గురువయ్య ముసం సత్యనారాయణ దొంగారి వెంకటేశ్వర్లు ఎస్కే సైదా వల్లభ దాసు కృష్ణ రాజు నాయక్ పాల్గొన్నారు.

మద్దిరాల: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కా ల అవిలమల్లు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత మల్లు, డాక్టర్ శ్రీనివాస్,వాసంపల్లి వెంకట్ రెడ్డి యకన్న పాల్గొన్నారు.



కోదాడటౌన్..

తిరుమలగిరి: పార్టీ కోసం పదవులను తృణపాయంగా త్యజించిన త్యాగమూర్తి సోనియాగాంధీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ అన్నారు.సోమవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన యూపీఏ చైర్పర్సన్ సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య, యూత్ నాయకులు కందుకూరి విష్ణు, బాకీ సజన్ కుమార్, కౌన్సిలర్ బత్తుల శ్రీను, నాయకులు ప్రేమ్ ప్రసాద్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతనకల్: కాంగ్రెస్ జాతీయ నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ జన్మ దిన వేడుకలలో ముఖ్యఅతిథిగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలుగా ఉండి,ప్రదానమంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహ వ్యక్తి, 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చిన ధన్యురాలని, ఆ త్యాగానికి ఫలితంగా తెలంగాణ ప్రజలు దేశానికి ప్రధానిగా రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా చేసి సోనియమ్మ రుణం తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి చురకంటి చంద్రారెడ్డి, మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, తిమ్మారెడ్డి రాజ బహుదూర్ రెడ్డి,మరాఠి రామస్వామి,బద్దం వేంకట్ రెడ్డి గ్రామ శాఖ అద్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, లింగాల రామచంద్రయ్య, బంటు క్రాంతి భూరెడ్డి సంజీవ రెడ్డి, బండారు లింగారెడ్డి, బండపల్లి సాగర్,బంటు బద్రీ, అనంతుల శ్రీను,ఇమ్మిరెడ్డి లింగారెడ్డి బొల్క సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట: ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ లు మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని రెండు సార్లు త్యాగం చేశారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ దెబ్బతింటుందని తెలిసి కూడ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ అమరుల త్యాగాలకు చలించి పోయిన సోనియా గాంధీ, ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి, ఆత్మగౌరవ ఉద్యమాన్ని గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని వారు అన్నారు.



సూర్యాపేట

తెలంగాణ రాష్ట్రములో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పధకాలపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్ లు పోలగాని బాలు గౌడ్,ఎలిమినేటి అభినయ్, వేముల కొండ పద్మ, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, చెంచల శ్రీనివాస్, నిఖిల్, రావుల రాంబాబు, గండూరి రమేష్, నాగుల వాసు, మాణిక్యం పాల్గొన్నారు.

మిర్యాలగూడ: తెలంగాణ ప్రధాత తల్లి సోనియమ్మ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, చిలుకూరి బాలకృష్ణ, గాయం ఉపేందర్ రెడ్డి ,పొదిల శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు బసవయ్య గౌడ్, పైడిమర్రి నరసింహారావు, పగిడి రామలింగయ్య, మహబూబ్ అలీ, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సలీం, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజహర్ పాల్గొన్నారు.

దామరచర్ల : సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ బంటు కిరణ్ ల ఆధ్వర్యంలో దామరచర్ల సోమవారం లో వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో. సిద్దు నాయక్, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, నర్సింహారెడ్డి ,జీడయ్య యాదవ్ ,ఖాదర్ ,దాస్ ,వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్రావు,టౌన్ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్,మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య,మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్,మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీలు లపంగి వజ్రమ్మ,గంటికోట హరికృష్ణ, వెంకటేష్, శివన్నగూడెం రామలింగేశ్వర స్వామి గుడి చైర్మన్ రాపోలు గిరి, మహేశ్వరం సతీష్,ఎలిమినేటి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

నిడమనూరు :సోనియా గాంధీ వేడుకలను సోమవారం మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం కేక్ కట్ చేసి స్వీట్ లు పంచారూ. ఈ కార్యక్రమం లో కొండా శ్రీనివాస్ రెడ్డి ముంగి శివ మారయ్య పోలే రవి నర్సింగ్ విజయ్ మేరెడ్డి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ :సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను సోమవారం నాడు నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో నిర్వహించారు. ఈ సందర్భంగా పైలాన్ కాలనీ గాంధీ బజార్ నందు పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ఓబిసి అధ్యక్షులు జంగన్న , వేణు , ముజీబ్ , తిరుపతి , చంద్రకాంత్ , జయరాం , సలీం , వెంకటేశ్వర్లు , సత్యనారాయణ రెడ్డి , ఎస్కే కాసిం ,రాజా , ఈశ్వర్ ,రఘునందన్ , కె నాగరాజు ఉంది తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



నూతనకల్..

కొండమల్లేపల్లి : కాంగ్రెస్ పార్టీ మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఊటుకూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సోనియా గాంధీ జన్మదిన వేడుకలో పిఎసిఎస్ చైర్మన్ దుదిపాల వేణుధర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మండల యువజన అధ్యక్షులు మంగ్య నాయక్, పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్, మార్కెట్ డైరెక్టర్ సుధాకర్, మాజీ సర్పంచులు బోడ యాదయ్య, గడ్డం శ్రీరాములు, రాములు నాయక్, లాలూ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, ఏకుల సురేష్, వసుకుల బక్కలయ్య, కోట్ల జగదీష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నకిరేకల్ : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలను నకిరేకల్ లోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి కృష్ణారెడ్డి, యూసుఫ్,చెనగోని రాజశేఖర్,పందిరి సతీష్,నల్లగొండ మహేశ్, వంటేపాక నక్షత్, సైదులు,పశుపతి,సాయి, సురేష్ , వంటేపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చండూరు :4 కోట్ల ప్రజల తెలంగాణ రాష్ట్ర అకాంక్షను నెరవేర్చిన ఘనత జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీదేనని మండలాధ్యక్షుడు కోరిమి ఓంకారం, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ స్పష్టం చేశారు.సోమవారం మున్సిపల్ కేంద్రంలోని స్థానిక చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటి వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ ,మాజి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుజా ఉద్దీన్, పల్లె వెంకన్నకోడి గిరిబాబు, జిల్లా నాయకులు కోడి శ్రీనివాసులు, మాజి ఎంపీటీసీ ఇరిగి రాజు, కారింగ్ రామ్మూర్తి,కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్,మాజి సర్పంచ్ సాపిడి రాములు, మేకల వెంకట్,చొప్పరీ వెంకన్న,కాంగ్రెస్ పార్టి సీనియర్ నేతలు కల్లెట్లా మారయ్య,బిమనపల్లి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సమగ్ర శిక్షలో పనిచేయుచున్న ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి. నాగమణి, జిల్లా కార్యదర్శి. ముర్తాల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం దీక్షలకు వారు మద్దతు తెలిపి మాట్లాడుతూ సీఎం ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని, సుప్రీం కోర్టు కనీస వేతనం(మినిమం టైం స్కేలు) ఇవ్వాలన్నారు. దీక్షలకు ట్రస్మా ప్రైవేట్ యాజమాన్యం గాదె రవీందర్ రెడ్డి, కే.కె జయరాజ్ , శ్రీపతి శ్రీనివాస్, పి. రాజు, అనంతుల సోమయ్య సైదులు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘ అధ్యక్షులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్ ఉపాధ్యాయ సంఘం టౌన్ అధ్యక్షులు, కోడిరెక్క జయరాజు. ప్రధాన కార్యదర్శి సాజిద్ అలీ. ఉపాధ్యక్షురాలు ఎస్ కే రజియా బేగం. కార్యదర్శడి మహిత, శ్రీదేవి మద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు మంగ నిరంజన్ సీసీఓ గుండా హారిక ఎంఐ కోఆర్డినేటర్, సిఆర్పిలు గోవర్ధన చారి, స్రినివస చారి, పార్ట్ టైం ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, సుధా, వంశీకృష్ణ, అంజయ్య, నాగమణి, పుష్పలత రేణుక, మోహన్, రేణుక, శ్రీదేవి, జ్యోతి, జ్యోతి పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రం లోని విద్యావనరుల కేంద్రం వద్ద సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న సమ్మె సోమవారం మూడవ రోజుకు చేరింది.ఈ సమ్మెకు మండల పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు దండ విరారెడ్డి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండల విద్యాశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సీఆర్‌పీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, మండల స్థాయి అకౌంటెంట్లు, మెసెంజర్లు, సహిత విద్యా రిసోర్స్‌పర్సన్లు, భవిత అమలు, ఫిజియోథెరఫిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గతంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు అన్నారు. సోమవారం మండల పరిధిలో ఉన్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులు స్థానిక ఇన్చార్జి ఎంఈఓ ఆర్. నాగేశ్వరరావు నాయక్‌కు సమ్మె నోటీస్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువు ఉపాధ్యాయులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వస్తే శిక్ష ఉపాధ్యాయులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారని దానిని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ, ఎం ఆర్ సి, ఐ ఈ ఆర్ సి పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు గొట్టిముక్కల సుందరి, సుజిత, నస్రిన్, స్వప్న, దారం శ్రీనివాస్, త్రివేణి ,మారం శివశంకర్, జమీర్ ,హుస్సేన్, ఆంజనేయులు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మర్రిగూడ : సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మండలంలోని సమగ్ర ఉద్యోగులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ముందు సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న దీక్ష సోమవారం మూడో రోజుకు చేరిన సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలంటూ తెలంగాణ తల్లికి,ఎంఈఓ బిట్టు శ్రీనివాస్‌కు వారు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు సైదులు,ప్రధాన కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి 10 లక్షల ఆరోగ్య బీమా,మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోరారు.